# సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 9 | జనవరి | 2025 | పేజీలు : 19




### సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన...
### జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి ఎం. సాయి కుమార్



2 లో

# ములుగులో బీజేపీ వర్సెస్ కాంగ్రెస్

## కన్నీరు కార్చిన బంగారు తల్లి





2 లో

- వరంగల్ తూర్పు బీజేపీ నాయకుల ఘనకార్యం • మండల పార్టీ ఎన్నికల్లో నేతల ఇష్టారాజ్యం
- కాషాయం క్రమశిక్షణ వదిలేసిన అధినాయకులకు వార్నింగ్ • పార్టీ మారి వచ్చిన నేతలపై గుర్రుగా ఉన్న సీనియర్లు
- అసంతృప్తిలో అబ్జర్వర్ ఇన్చార్జి నాయకురాలు • రాష్ట్ర పార్టీకి పిర్యాదు చేసిన సీనియర్ నాయకులు

ములుగులో మంత్రి సీతక్క ఫ్లెక్సీలు చింపిన బీజేపీ నాయకులు

బీజేవైఎం నాయకుని బుక్ స్టాల్ వద్ద వస్తువులు ధ్వంసం చేసిన కాంగ్రెస్ నాయకులు

మంత్రి క్యాంపు ఆఫీస్ ముట్టడికి బీజేపీ నాయకుల యత్నం

అడ్డుకున్న పోలీసులు

ములుగు ప్రతినిధి, జనవరి 8 ( మేజర్ న్యూస్ సూర్య) : ములుగులో బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. హైదరాబాద్ లో బీజేపీ కార్యాలయంలపై కాంగ్రెస్ నాయకులు దాడిచేశారని ఆరోపిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ములుగులో ప్రభుత్వ దిష్టిబొమ్మగా ఫ్లెక్సీ దహనం చేసిన బీజేపీ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఇదే సందర్భంలో మిగతా 2లో..

---

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను

## అడ్డుకున్న రైతులు

### మహిళా ఆత్మహత్యాయత్నం



2 లో



### సీఎం రేవంత్ రెడ్డికి ఐనవోలు జాతర ఆహ్వాన పత్రికను అందజేసిన మంత్రి కొండా సురేఖ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

8 లో

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



4 లో

# ములుగులో బీజేపీ వర్సెస్ కాంగ్రెస్

ములుగు ప్రతినిధి, జనవరి 8 ( మేజర్ న్యూస్ సూర్య) : ములుగులో బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. హైదరాబాద్ లో బీజేపీ కార్యాలయంలపై కాంగ్రెస్ నాయకులు దాడిచేశారని ఆరోపిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ములుగులో ప్రభుత్వ దిష్టిబొమ్మగా ఫ్లెక్సీ దహనం చేసిన బీజేపీ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఇదే సందర్భంలో పక్కనే ఉన్న కాంగ్రెస్ నాయకులు, మంత్రి సీతక్క ఫ్లెక్సీలను చింపివేశారు. దీంతో ఆగ్రహించిన కాంగ్రెస్ నాయకులు అందుకు కారకుడైన బీజేవైఎం నాయకుడి బుక్ స్టాల్ వద్ద వస్తువులను ధ్వంసం చేశారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో ములుగులో మినిస్టర్ క్యాంపు కార్యాలయ ముట్టడికి సమాయత్తమయ్యారు. పోలీసులు ఆంక్షలు విధించడంతో నిరసన తెలిపేందుకు సిద్ధమయ్యారు. బీజేపీ నాయకులు ములుగులోని ఏరియా ఆస్పత్రి వద్ద ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేసిన అనంతరం రాస్తారోకో చేపట్టారు. అదే సమయంలో పలువురు కార్యకర్తలు రోడ్డు పక్కనే ఉన్న మంత్రి సీతక్క, కాంగ్రెస్ నాయకుల ఫ్లెక్సీలను చింపివేశారు. గమనించిన పోలీసులు వారించి దూరంగా నెట్టివేశారు. బీజేపీ నాయకులు, పోలీసులకు కొద్దిసేపు వాగ్వివాదం జరిగింది. అనంతరం బండారుపల్లి రోడ్డులో ఉన్న మంత్రి కాన్వాయ్ వైపు వెళ్లేందుకు బీజేపీ నాయకులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఇరువురి మధ్య కొద్దిసేపు తోపులాట జరిగింది. అనంతరం మళ్లీ జాతీయ రహదారిపైకి వచ్చిన బీజేపీ నాయకులు రాస్తారోకో చేపట్టారు. ట్రాఫిక్ నిలిచిపోవడంతో సీఐ శంకర్ చొరవతో ఆందోళనను విరమింపజేశారు. ఈ నేపథ్యంలో ములుగులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ములుగు సీఐ శంకర్, ఎస్సైలు వెంకటేశ్వర్ రావు, లక్ష్మారెడ్డి, రామకృష్ణల ఆధ్వర్యంలో సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి, గిరిజన మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, నాయకులు నగరపు రమేష్, భూక్య జవహర్‌లాల్, రవిరెడ్డి, వాసుదేవరెడ్డి, జాడి రామరాజు, జినుకల కృష్ణాకర్ రావు, గాదం కుమార్, రాజ్ కుమార్, రాకేష్ రెడ్డి, ఇమ్మడి రాకేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. కాగా, విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు జాతీయ రహదారిపై బీజేపీ నాయకుల తీరుకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. ఈక్రమంలో ఫ్లెక్సీలు చింపిన బీజేపీ నాయకుడి బుక్ స్టాల్ కనిపించడంతో వస్తువులను ధ్వంసం చేశారు. కాగా, పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఇరువర్గాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్, చింతనిప్పుల భిక్షపతి, భరత్, తదితరులు పాల్గొన్నారు. కాగా, మంత్రి, కాంగ్రెస్ నాయకుల ఫ్లెక్సీలు చింపినందుకు గాను బీజేపీ నాయకులపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిసింది.







## చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను అడ్డుకున్న రైతులు

### మహిళ ఆత్మహత్యాయత్నం

మహాదేవపూర్ జనవరి 8 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం ఎల్కేశ్వరం గ్రామంలో బుధవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎల్కేశ్వరంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు కెనాల్ కాలువ పనులను రైతులు అడ్డుకుంటున్నారు. నష్టపరిహారం చెల్లించి పనులు చేసుకోవాలని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో బుధవారం ప్రాజెక్ట్ పనులను రైతులు అడ్డుకునే ప్రయత్నం చేయగా, అక్కడే ఉన్న మహాదేవపూర్ పోలీసులకు, రైతులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో ఎల్కేశ్వరం గ్రామానికి చెందిన రాళ్ల బండి కమల అనే మహిళ మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వెంటనే పోలీసులు గమనించి మహదేవపూర్ సామాజిక ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. బాధిత రైతులు మహాదేవపూర్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి ఆందోళనకు దిగారు. పురుగుల మందు తాగిన మహిళ పరిస్థితి నిలకడగా ఉన్నట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు.



## కన్నీరు కార్చిన బంగారు తల్లి

వరంగల్ ప్రతినిధి జనవరి8 మేజర్ న్యూస్(సూర్య): క్రమశిక్షణకు సిద్ధాంతాలకు ఆలవాలైన భారతీయ జనతా పార్టీ నేతల్లో కొత్తగా వచ్చిన నేతల తీరుతో అసంతృప్తి జ్వాలలు ఆజ్యం పోసుకుంటున్నాయి. ఇటీవల పార్టీ తీర్థం పుచ్చుకున్న నాయకుల పెత్తనం తారాస్థాయికి చేరడంతో దశాబ్దాల కాలంగా కాషాయం జండా మోస్తున్న సీనియర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గులాం గిరి చేసే ఇటీవల వచ్చిన పనికిమాలిన నాయకులకు మండల జిల్లా రాష్ట్ర పదవులు కట్టబెట్టడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా వరంగల్లో నిర్వహించిన మండల అధ్యక్షులు ఎన్నికల్లో సీనియర్ జూనియర్ నాయకుల మధ్య జరిగిన ఘర్షణ వాతావరణం రాష్ట్ర పార్టీ కార్యాలయానికి దారి తీసింది. నియమాలేవి బిజెపి అంతర్గత ఎన్నికల్లో భాగంగా ఇటీవల రాష్ట్ర పార్టీ నాలుగు డివిజన్లకు ఒక మండల అధ్యక్షున్ని నియమించాలని ఆదేశాలు వచ్చాయి. అభిప్రాయ సేకరణతో, లేదా ఓటింగ్ తో నియమించే ఎన్నికలు అభిప్రాయ సేకరణ తదనంతరం నియమాలకు విరుద్ధంగా సీల్ కవర్లో అధ్యక్షులను ప్రకటించడంపై సీనియర్ పార్టీ ఆశావాహులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అభిప్రాయ సేకరణలో గెలిచిన వారిని పక్కన పెట్టి ఇటీవల వచ్చిన నాయకుల అనుచరులకు పదవులు కట్టబెట్టడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇలాగే కొనసాగితే మొన్నటి ఎన్నికల్లో ఎమ్మెల్యే సీటు ఓడినట్టు రానున్న రోజుల్లో బిజెపి నష్టపోయే ప్రమాదం ఉందని పార్టీ సీనియర్లు బిజెపి అభిమానులు హెచ్చరిస్తున్నారు. క్రమ శిక్షనేది పార్టీల అంతర్గత వ్యవహా రాల్లో అబ్జర్వర్లు ఇన్చార్జిల మాట శిరోధారంగా పాటించాల్సిన జిల్లా నేతలు నాయకులు దురుసుగా మాట్లాడుతూ క్రమశిక్షణ కట్టుబాట్లను తెంచుతున్నారు. తాజాగా జరిగిన వరంగల్ మండల పార్టీ ఎన్నికల్లో అబ్జర్వర్ ఇన్చార్జి మహిళా నాయకురాలితో నేరుగా బెదిరింపులకు పాల్పడి దురుసుగా మాట్లాడినట్టు పార్టీ శ్రేణుల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. అర్ధరాత్రి వరకు జరిగిన ఎన్నికల్లో ఇటీవల పార్టీకి వచ్చిన నేతల మాటలు మహిళా నాయకురాలుకు కన్నీళ్లు తెప్పించినట్టు పార్టీలో చర్చ జరుగుతుంది. వరంగల్ జిల్లాకు చెందిన సీనియర్ బిజెపి నాయకులు అభిమానులు రాష్ట్ర పార్టీ దృష్టికి తీసుకు పోయినట్టు విశ్వసనీయ సమాచారం. జిల్లా నాయకత్వంపై రాష్ట్ర పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోతే రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి ఓటమి పాలు కానుందని పార్టీ సీనియర్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



## సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన...
## జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి ఎం. సాయి కుమార్

వరంగల్ లీగల్, జనవరి 08, మేజర్ న్యూస్ సూర్య: సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ ను వరంగల్ జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ,న్యాయమూర్తి ఎం సాయి కుమార్ బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ బ్యూరో చీఫ్ మీ పురుషోత్తం లీగల్ రిపోర్టర్ పి ప్రదీప్ కుమార్ వరంగల్ ప్రతినిధి చిట్టి బాబు గీసుకొండ కాజీపేట రిపోర్టర్లు విష్ణు చందర్, గిరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఇతర ప్రాంతాల్లో ఉన్నవారు ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో నమోదు చేసుకోవాలి

### ఎంపీడీవో ఎల్ భాస్కర్



గణపురం రూరల్ జనవరి 08 మేజర్ న్యూస్ సూర్య: మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పేరు నమోదు చేసుకోని వారు ఈ నెల పదో తేదీలోగా సంబంధిత అధికారులను కలిసి నమోదు చేసుకోవాలని ఎంపీడీవో ఎల్ భాస్కర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు సర్వే గణపు రం మండలంలో 95 శాతం పూర్తయిందని మిగిలిన దరఖాస్తు దారులు వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిన వారు ఇందిరమ్మ ఇంటి సర్వేలో పేర్లు రానివారు కూడా 10వ తేదీలోపు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి దగ్గర సర్వే నమోదు చేసుకోవాలని ఎంపీడీవో ఎల్ భాస్కర్ విజ్ఞప్తి చేశారు.

## కర్కపల్లి సబ్బిడికుంట పనులను ప్రారంభించాలి

### మాజీ సొసైటీ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి



గణపురం రూరల్ జనవరి 08 మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో 2023 జులై నెలలో కురిసిన భారీ వర్షాలకు గణపురం మండలం కర్కపల్లిలో పూర్తిగా దెబ్బతిన్న సబ్బిడికుంట (ఉడుగుల కుంట) పనులను ప్రారంభించాలని గణపురం మాజీ సొసైటీ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సబ్బిడికుంట కొట్టుకపోయి 20 నెలలు అవుతోందని గత ప్రభుత్వం ఎన్నికలకు ముందు నిధులు కేటాయించినా ఇప్పటివరకు మరమత్తులు చేయకపోవడం దారుణమన్నారు రైతులపై ప్రభుత్వం ఇంత చిన్నచూపు సరికాదని, సుమారు 80 లక్షల రూపాయల నిధులతో టెండర్ అయినప్పటికి పనులు ప్రారంభించడంలో జాప్యం చేస్తున్నారని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి వెంటనే పనులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతుల పక్షాన ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

## ఉప్పుగల్లు గ్రామంలో రెండు ఎంపీటీసీలుగా ఏర్పాటు చేయండి




జఫర్ గడ్, జనవరి 8 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ఉప్పుగల్ గ్రామంలో ఎంపీటీసీ స్థానాలను రెండుకు పెంచాలని కోరుతూ బుధవారం బిజెపి నాయకుల ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రాజేందర్ రెడ్డి కి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పు గల్ గ్రామ పంచాయతీ పరిధిలో ఓటర్ల సంఖ్య జనవరి 2025 ఓటర్ జాబీత ప్రకారం 4000 లు ఓటర్ల సంఖ్య దాటినందున ఉప్పు గల్ గ్రామ పంచాయతీ పరిధిలో రెండు ఎంపీటీసీ స్థానాలను పెంచాలని తద్వారా రాబోయే కాలంలో గ్రామ అభివృద్ధి నిధులు ఎక్కువ కేటాయించుకుని గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గద్దం రాజు గౌడ్, బుర్ర తిరుపతి గౌడ్,నాయిని యాదగిరి గౌడ్,గద్దం శివశంకర్, గాదెపాక శ్రీను, సురేష్ గౌడ్, బిజెపి మండల అధ్యక్షులు నగేష్ గౌడ్,రామ రాజు, చీకటి శ్రీను, మారపల్లి రవి నాయకులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం


**స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి**

**త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్**






ములుగు, సూర్యప్రతినిధి జనవరి 8 (మేజర్ న్యూస్): రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం.. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై బుధవారం ప్రజాభవన్ నుండి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, విద్యుత్ శాఖల సిఎండిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు.మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానిం చిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని. కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుందని, భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది.ప్రధానమంత్రి పిఎం కుసుం పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడింది. ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. టి జి రెడ్కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని, దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడం మే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 10 ఎకరాలను గుర్తించినట్లు తెలిపారు. నిర్దేశించిన గడువులోగా 140 ఎకరాలను గుర్తించి నివేదికలు అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓసి త్రీ లారీ ప్రమాదంలో గాయపడ్డ డ్రైవర్ మృతి

**అన్వర్ మృతితో రోడ్డున పడ్డ కుటుంబం**

**ప్రభుత్వం ఆదుకోవాలని సహచర డ్రైవర్ల విజ్ఞప్తి**

**మండల కేంద్రంలో విషాదం**



గణపురం రూరల్ జనవరి 08 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని కేటీకే ఓసీ త్రీ గనిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ లారీ డ్రైవర్ ఎండి అన్వర్ (42) హైదరాబాద్లో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారు జామున 2 గంటలకు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నెల 2 రాత్రి 10 అనంతరం ఓసి -త్రీ ప్రాజెక్టులో మట్టిలోడు అన్ లోడ్ చేసి క్వారీలోకి వెళుతున్న లారీ టిప్పర్ పొగమంచు కారణంగా ముందు వెళ్తున్న వోల్వో టిప్పర్ ను వెనుక నుంచి బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో గణపురం మండల కేంద్రానికి చెందిన వోల్వో డ్రైవర్ ఎండి అన్వర్ పాషాకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ అతన్ని చికిత్స నిమిత్తం మొదట స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ కు తరలించారు. గత వారం రోజులుగా అన్వర్ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారు జామున మృతి చెందాడు. మృతునికి భార్య, యాకూబి, కుమారులు ఆసిఫ్ రియాన్ లు ఉన్నారు. అన్వర్ మృతితో ఆ పేద కుటుంబం రోడ్డున పడింది. సింగరేణి సంస్థ తగిన ఆర్థిక సహాయం చేసి బాధిత కుటుంబానికి అదుకోవాలని గ్రామస్తులు, సహచర డ్రైవర్లు కోరుతున్నారు.

**అన్వర్ కుటుంబానికి అండగా ఉంటాం మాజీ ఎంపీటీసీ షమా పాషా**

ఓసి త్రీలో లారీ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ హైదరాబాదులో మృతి చెందిన అన్వర్ కుటుంబానికి అండగా ఉంటామని మాజీ ఎంపీటీసీ షమా పాషా అన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన అన్వర్ ప్రమాదంలో అకాల మృతి చెందడం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి అండగా ఉండి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు.



## రహదారి భద్రతా నియమాలను

# ప్రతి ఒక్కరూ పాటించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు, సూర్యప్రతినిధి జనవరి 8 (మేజర్ న్యూస్): ప్రతి ఒక్కరూ భద్ర తా నియమాలను పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో రవాణా శాఖ ఆద్వర్యంలో రూపొందించిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం 2025 గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 1 నుండి జనవరి 31 వరకు నెల రోజుల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మాసోత్సవం నిర్వహణ ప్రధాన ఉద్దేశ్యం ప్రజలకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించి, ప్రమాదాలను తగ్గించడం, ప్రజల ప్రాణాలను కాపాటమని ఆయన స్పష్టం చేశారు. ఈ భద్రాతా వారోత్సవాలల్లో భాగంగా ప్రజలలో రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంచడం, పాఠశాలలు, కళాశాలల్లో చిత్రలేఖన, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రతా శిక్షణలో భాగంగా వాహన డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రదర్శనలు నిర్వహించడం సురక్షిత రవాణాపై పల్లె నుంచి పట్టణాలకు రవాణా పై ప్రచార యాత్రలు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో భాగస్వాములుగా మారాలని కలెక్టర్ సూచించారు. ప్రతి వ్యక్తి రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా సమాజానికి మేలు చేసిన వాళ్ళం అవుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి బరగడి శ్రీనివాస్, కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, డిపిఆర్ఓ ఎండి. రఫిక్, ఎంవిఐ వినోద్ రెడ్డి, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్ పాల్గొన్నారు.

## మెడికల్ షాపుపై దాడులు నిర్వహించిన

# డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీసులు



వరంగల్ ప్రతినిధి, జనవరి 08, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం నిషేదించిన మందును విక్రయిస్తున్నట్లుగా సమాచారం రావడంతో డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీసులు, ఔషద నియంత్రణ అధికారులు బుధవారం సాయంత్రం వరంగల్ పోస్ట్ ఆఫీస్ ప్రాంతంలోని గుడ్ హెల్త్ మందుల షాపులో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ప్రభుత్వం నిషేంధించిన మత్తు కలిగించే టాబ్లెట్లను వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా యువతకు విక్రయిస్తునట్లుగా అధికారులకు నిర్ధారణ రావడంతో పాటు సదరు మందుల షాపు నుండి నిషేధిత టాబ్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకొని. మందుల షాపు యజమానిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. తదుపరి దర్యాప్తు కోసం నిందితుడిని ఇంతేజార్గంజ్ పోలీసులకు అప్పగించారు. తనిఖీల్లో ఇన్స్ స్పెక్టర్ సురేష్, ఆర్.ఐ శివ కేశవులు,వరంగల్ డ్రగ్ కంట్రోల్ ఇన్స్ స్పెక్టర్ అరవింద్ కుమార్, ఆర్.ఎస్. ఐ పూర్ణ తో పాటు డ్రగ్స్ కంట్రోల్ పోలీసులు , డ్రగ్ కంట్రోల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

### స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల

### సోలార్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు

### త్వరలో టెండర్లు ఖరారు

### వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

### మల్లు భట్టి విక్రమార్క



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 08 మేజర్ న్యూస్: మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల సోలార్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేస్తామనిత్వరలో టెండర్లు ఖరారు చేయడం జరుగు తుందని వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఉప. ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై బుధవారం ప్రజాభవన్ నుండి రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీనాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, విద్యుత్ శాఖల సిఎండిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖలతో ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా భూమి సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.మహిళలు ఆర్థిక సాధికారత సాధనతో పాటు ఆర్థికాభివృద్ధికి అవకాశాలు కల్పించాలని తెలిపారు. నూతన విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణాభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందం కుదిరినట్లు తెలిపారు. 5 సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తయారు చేయాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని అన్నారు. పెద్ద మొత్తంలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్న క్రమంలో వారు వివిధ రకాల వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఐడిఓసి కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 28 ఎకరాలు గుర్తించినట్లు తెలిపారు. నిర్దేశించిన గడువులోగా 122 ఎకరాలను గుర్తించి నివేదికలు అందజేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, డిఆర్డిఏ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి

### త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



జనగామ అర్బన్, జనవరి 08, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో మహిళా సాధికారత లో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ప్రజాభవన్ లో మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకు వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుందని, ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని, కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుందని, చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి పీఎం కుసుం పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. టీజీ రెడ్ కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు.దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడమే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో 4 చోట్ల మొత్తం 20 ఎకరాలు గుర్తించామని తెలిపారు.మిగతా ప్రక్రియ కూడా వేగవంతం పూర్తి అయ్యేలా సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తామని తెలిపారు ఈ వీడియో కాన్ఫెరెన్స్ లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, పీడీ డి ఆర్ డి ఓ వసంత, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు



# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

### -స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి
### -త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం
### -స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 8,మేజర్ న్యూస్ (సూర్య ): రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యంగా ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ప్రజా భవన్ లో మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందు కుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ,ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటు లోకి తెస్తున్నామన్నారు.పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ



అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది.. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని.. కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతు న్నాయి. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది ... భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి కుసుమ్, పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడింది.. ఈ



దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. టీజీ రెడ్కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని... దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడం మే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్, సర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎండి కృష్ణ భాస్కర్, జిల్లా కలెక్టర్లు తదితరులు ఉన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, డీఎఫ్ఓ బి.విశాల్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ నరేష్, ట్రైబల్ వెల్ఫేర్ డిడి దేసిరామ్ నాయక్, లతో కలిసి కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందించాలి

### హన్మకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

హనుమకొండ ప్రతినిధి,జనవరి 08, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకుగాను ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక సౌకర్యాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. బుధవారం హనుమకొండ ప్రభుత్వ బాలిక ఉన్నత లష్కర్ బజార్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మౌలిక సదుపాయాలను ఆమె పరిశీలించారు కిచెన్ షెడ్, త్రాగునీరు, టాయిలెట్స్ పరిశుభ్రతను ఆమె స్వయంగా తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజన వసతి, సరిపడు భోజనం అందించడం జరుగుతుందా లేదా అనే విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో సౌకర్యాల కల్పనపై





కలెక్టర్ విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్, క్లాస్ రూమ్లను పరిశీలించి సిలబస్ ప్రకారంగా పాఠాలను పూర్తి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులు మెరుగైన విద్యను అభ్యసించేందుకుగాను ప్రణాళికతో కూడిన విద్యను అభ్యసించేందుకు విద్యార్థులకు తగు సూచనల చేయాలని ఆమె తెలిపారు. ప్రతి విద్యార్థి మంచి మార్కులు సాధించాలంటే ఉపాధ్యాయుల కృషి ఎంతైనా అవసరమని ఆమె తెలిపారు. అనంతరం పాఠశాలలో ప్రాంగణం ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణానికి ఎన్పీడీసీఎల్ సూపరింటెంట్ ఇంజనీర్ వెంకటరమణ తో కలిసి స్థల పరిశీలన ఏర్పాటు గావించారు. తనిఖీల్లో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, మండల విద్యాశాఖ అధికారి నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.



### ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక లో నిరుపేదలను గుర్తించాలి
### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి జనవరి8 మేజర్ న్యూస్ (సూర్య): ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అధికారులు అత్యంత పారదర్శకంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అధికారులు ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి, ఇండ్లులేని వారిని, అత్యంత నిరుపేదలకు గుర్తించి, వార్డ్, గ్రామ సభలో చర్చించి లబ్ధిదారుల ఎంపిక చేయాలన్నారు.ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పెండింగ్ లో ఉన్న వాటిని, గ్రామాల్లో లేని వారిని పిలిపించి వివరాలు సేకరించి సర్వే పూర్తి చేయాలన్నారు.జిల్లాలోని దూపకుంట, పైడిపల్లి రాయపర్తి, తిమ్మాపూర్ లలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందజేయుటకు గాను నియమించిన బృందాలు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని అన్నారు. మౌలిక వసతుల కల్పనకు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి,జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, తాసిల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అధ్యక్ష పీఠం ఎవరికి దక్కేనో?

- మాజీ అధ్యక్షుడు చరణ్ పటేల్ వైపే అధిష్ఠానం మొగ్గు
- ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి ఇవ్వాలంటున్న కొందరు సీనియర్ నేతలు
- మాదిగ సామాజిక వర్గం నుండి అధ్యక్ష బరిలో ఉన్న పోడేటి బిక్షపతి, మాట్ల రమేష్
- కష్ట కాలంలో పార్టీని అంటిపెట్టుకుని ఉన్న బిక్షపతి
- అనూహ్యంగా అధ్యక్ష పదవి రేసులోకి వచ్చిన మాట్ల రమేష్
- ఎవరికి వారు అధిష్ఠానం వద్ద ప్రయత్నాలు
- నాకే ఇవ్వాలంటూ బహిరంగంగా ప్రణవ్ బాబు కు విజ్ఞప్తి చేసిన పోడేటి బిక్షపతి
- ప్రణవ్ బాబు కు తలనొప్పిగా మారిన కమలాపూర్ రాజకీయం





కమలాపూర్ జనవరి 8 మేజర్ న్యూస్ సూర్య : హుజురాబాద్ నియోజకవర్గం లో రాజకీయం రసవత్తరంగా సాగుతుంది. మండల అధ్యక్ష పదవి విషయంలో అగ్గిరాజేసుకుంది. కొత్త నాయకత్వానికి అవకాశం ఇవ్వాలంటూ పలువురు బహిరంగంగానే చెబుతున్నారు. అయిన పట్టువదలని విక్రమార్కుడిలా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు నియోజకవర్గంలోని 4 మండలాలకు అధ్యక్షులను నియమించారు. ఇందులో ఓసీలకు ఇద్దరికీ, బీసీలకు ఇద్దరికీ అవకాశం ఇచ్చారు. కమలాపూర్ మండలానికి ఇంకా అధ్యక్షుడిని నియమించలేదు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన నుండి ఒడితల ప్రణవ్ బాబు కు కమలాపూర్ మండలం తలనొప్పిగా మారింది. మండల నాయకులకు ఒకరంటే ఒకరికి పడకపోవడంతో మండల అధ్యక్ష పదవిని రద్దు చేశారు. దీంతో అప్పటినుండి అధ్యక్ష పదవి ఖాళీగానే ఉంది. మండలాల అధ్యక్షులను నియమిస్తున్న తరుణంలో మాకే అధ్యక్ష పదవి ఇవ్వాలని మండలం నుండి చాలామంది విజ్ఞప్తి చేసిన చివరికి ఒకరిద్దరి పేర్లు మాత్రమే పరిగణలోకి తీసుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ లో చర్చ జరుగుతుంది. కానీ అధిష్టానం మరొకసారి గతంలో మండల అధ్యక్షుడిగా పనిచేసిన మాదన్నపేట మాజీ సర్పంచ్ చరణ్ పటేల్ వైపే మొగ్గు చూపుతున్నట్లుగా గుసగుసలు వినిపిస్తు న్నాయి. స్థానిక సంస్థల ముందర కొత్తవారికి ఎవరికి అవకాశం ఇచ్చిన పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉందని ప్రణవ్ బాబు ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది. చరణ్ పటేల్ సైతం సై అంటున్నట్లు తెలుస్తోంది. కానీ సామాజిక న్యాయం ప్రకారం కమలాపూర్ మండలానికి ఎస్సీ సామాజిక వర్గానికి అధ్యక్ష పీఠం ఇవ్వాలని పలువురు నేతలు గతంలో ప్రణవ్ బాబును కలిసి చర్చించినట్లు తెలుస్తోంది. ఎప్పటినుండో అధ్యక్ష పదవిపై సీనియర్ నాయకుడు పోడేటి బిక్షపతి ఆశలు పెట్టుకున్నారు. కొంతమంది పార్టీ సీనియర్ నాయకులు సైతం పోడేటి బిక్షపతి కి మద్దతుగా నిలిచారు. బిక్షపతి కి అధ్యక్ష పదవి ఇస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందని ప్రణవ్ బాబు ముందు బలంగా వాయిస్ వినిపించారు. 15 సంవత్సరాలుగా పార్టీలోనే ఉంటూ ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా పార్టీని మాత్రం వదిలి పోలేదు. తెలంగాణ ఉద్యమంలోనూ బిక్షపతి కీలక పాత్ర పోషించారు. 2014 తరువాత కాంగ్రెస్ పార్టీ నామరూపాలు లేకుండా పోతుందని అనుకుంటున్న ప్రతి సారి పార్టీ కోసం మేమున్నాం పార్టీని కాపాడుకుంటాం అన్న వారిలో బిక్షపతి ఒకరు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అప్పటి మంత్రి ఈటల రాజేందర్ సొంత మండలం కావడంతో టిఆర్ఎస్ హవా భారీ స్థాయిలో ఉంది. అయిన కూడా అదరక బెదరక కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన ముందుండి కొట్లాడేవాడు. కాంగ్రెస్ పార్టీ నుండి ఎంతమంది పార్టీలు మారిన బిక్షపతి మాత్రం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీలోనే కొనసాగారు. ఈటల రాజేందర్ రాజీనామాతో వచ్చిన ఉప ఎన్నికల సమయంలో కూడా టిఆర్ఎస్ పార్టీ బిక్షపతికి ఎన్ని ఆఫర్లు ఇచ్చిన సున్నితంగా తిరస్కరించి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారు. ఇన్ని అనుకూల పరిస్థితులు ఉండడంతో పోడేటి బిక్షపతి కే పదవి వరిస్తుందని అంతా భావిస్తున్న తరుణంలో అనూహ్యంగా ఇదే మాదిగ సామాజిక వర్గం నుండి మాజీ ఎంపీపీ మాట్ల రమేష్ వెలుగులోకి వచ్చారు. కమలాపూర్ మండల అధ్యక్ష పదవి ఎస్సీ సామాజిక వర్గానికి ఇస్తే తనకు ప్రాధాన్యత ఇవ్వాలని గతంలో ఎంపీపీగా, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం, అన్ని గ్రామాలలో పరిచయాలు ఉన్నాయని స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలు కైవసం చేసుకునేలా చేస్తానని ప్రణవ్ బాబు ముందు తన వాదనను వినిపించినట్లు విశ్వసనీయ సమాచారం.

చరణ్ పటేల్, మాట్ల రమేష్ లలో ఎవరికి ఇచ్చిన కలిసి పని చేస్తామని ప్రణవ్ బాబుకు వీరిద్దరు చెప్పినట్లుగా తెలుస్తోంది. కొద్ది రోజుల క్రితం మాట్ల రమేష్ టిపిసిసి చీఫ్ ను కూడా కలిసినట్లుగా చర్చ జరుగుతుంది. మాట్ల రమేష్ ఎన్నికల సమయంలో ఇతర పార్టీలకు చెక్ పెట్టేందుకు ఎత్తుకు పై ఎత్తు వేయడంలో దిట్టా. అలా మాట్ల రమేష్ కి అధ్యక్ష పదవి ఇవ్వాలని మరి కొంతమంది నాయకులు మద్దతుగా నిలుస్తున్నారు. ఈ వ్యవహారం అంతా ప్రణవ్ బాబుకు తలనొప్పిగా మారింది. అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపుతుందో చూడాలి మరి.

## బిఆర్ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



చిట్యాల, జనవరి 8 మేజర్ న్యూస్: మండలంలోని ముచినిపర్తి గ్రామంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం గ్రామంలో కార్యకర్తల సమావేశం నిర్వహించిన అనంతరం కమిటీ అధ్యక్షులుగా ఇంగిలి నర్సింగరావు, ఉపాధ్యక్షులుగా కంకల రాయకొమురు, గోగుల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దామెర సాంబయ్య, కార్యదర్శిగా కొంకుల రవి, కోశాధికారిగా అబ్బు సాంబరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా పెరువాల రాజేందర్, కొంగొండ శీను, దామెర రాయకొమురు, అబ్బు తిరుపతి రెడ్డి, యూత్ కమిటీ అధ్యక్షులుగా అన్నారపు రమణ కుమార్, ఉపాధ్యక్షులుగా తంగళ్ళపల్లి మస్తాన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా కొంగొండ కార్తీక్, కార్యదర్శిగా కలికోట రాకేష్, కోశాధికారిగా కందికొండ నాగరాజ్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, నాయకులు పిట్ట సురేష్, యూత్ మండల అధ్యక్షులు తౌటం నవీన్, మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్, నాయకులు రావుల రమేష్, దామెర రాజు, కందికొండ సదయ్య, ఇంగిలి శ్రీనివాస్, పుప్పాల సదయ్య, గుండెకారి రాజు కదరి చేరాలు, కొడగని రవీందర్, దామెర చంద్ర మొగిలి, తిరుపతి, బింబిరి రాజేందర్ లు పాల్గొన్నారు

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

నర్సంపేట, జనవరి 8, మేజర్ న్యూస్ (సూర్య): ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు సత్వరమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా నర్సంపేట ఏసిపి కార్యాలయమును వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం తనిఖీ చేసారు. తనిఖీ భాగంగా ఏసిపి కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్కు పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలికారు.సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు. అనంతరం ఏసిపి కార్యాలయము నకు సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు, ఏసిపి అధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అరా తీసారు.పాటు, దర్యాప్తు జరుగుతున్న తీరును పోలీస్ కమిషనర్ ఏసిపి కిరణ్ కుమార్ ను అడిగి తెలుసుకొవడంతో పాటు, పెండింగ్లో వున్న ఎస్టీ,ఎస్సీ కేసులు, ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులతో పరిశీలించడంతో పాటు మావోయిస్టు ప్రాబల్యంపై పోలీస్ కమిషనర్ ఆరా తీసారు. ఈ సందర్భంగా నర్సంపేట డివిజినల్ పోలీస్ అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని,ప్రతి పోలీస్ స్టేషన్తో పాటు, బ్యాంకులు, ఇతర ప్రధాన కూడళ్ళల్లో సిసి కెమెరాలు ఏర్పాటుకు అధికారులు చోరవ చూపించాలని, నేరాల కట్టడి కొసం అధికారులు



మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని. చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితిలో వదలవద్దని, సమాజంలో ఏం జరుగుతోందని ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తూ సమాచార సేకరణ అవరమని, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, ఓపిక,సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పరిశీలించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అధికారులతో కల్సి ఏసీపీ కార్యాలయము ప్రాంగాణంలో మొక్కలను నాటారు, ఈ తనీఖీలో ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ ఈ. ఏ.ఎస్పీ మానాన్ భట్, ఏసిపి కిరణ్ కుమార్ ,నర్సంపేట డివిజనల్ పోలీస్ అధికారు లు, ఇన్స్పెక్టర్ జి. రమణ మూర్తి, దుగ్గొండి, నెక్కొండ రూరల్ సర్కిల్ ఇన్స్ స్పెక్టర్లు సాయి రమణ, చంద్ర మోహన్, ఎస్.ఐ లు అరుణ్ కుమార్, రవి , మహేందర్, గోవర్ధన్, రాజేష్ రెడ్డి, రఘుపతితో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

## స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి

## త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం





హనుమకొండ ప్రతినిధి, జనవరి 08, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం మంత్రులు సీతక్క, కొండా సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్ కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుందని, ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని,కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజక వర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుందని, భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి పీఎం కోసం పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడింది. ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తెలంగాణ రెడ్ కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడమే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య మాట్లాడుతూ జిల్లాకు కేటాయించిన 150 ఎకరాలలో ఇప్పటివరకు 75 ఎకరాలు గుర్తించి సంయుక్త తనిఖీ చేయడం జరిగిందని దీనికి సంబంధించి ఎస్ హెచ్ జి లను గుర్తించామని మిగిలిన 75 ఎకరాలు ఈనెల 22 తారీకు లోపు జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య, జిల్లా ఫారెస్ట్ అధికారి లావణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎస్సీ ఎన్పీడీసీఎల్ వెంకటరమణ, డిఆర్డిఓ ఎం శ్రీను ఇతర ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేకపోతే చర్యలు

## ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం

## పౌష్టిక ఆహారం అందించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ప్రతినిధి జనవరి8 మేజర్ న్యూస్(సూర్య): మధ్యాహ్న భోజన విషయంలో నాణ్యత లేకపోతే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హెచ్చరించారు. బుధవారం వరంగల్ రంగశాయిపేట ఉన్నత ప్రాథమిక పాఠశాలలను అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు.పాఠశాల గదులను, మధ్యాహ్న భోజనం షెడ్డును,మరుగుదొడ్లు ఉన్న ప్రాంతంలో నిల్వ ఉన్న మురుగు నీటిని పరిశీలించి అక్కడి అపరిశుభ్రతపై ప్రధానోపాధ్యా యులు శారదాబాయి ని మందలించారు.పాఠశాల పరిసరాలలో ఉండవలసిన పిల్లలు రోడ్లపై ఎందుకు కనిపిస్తున్నారని ఉపాధ్యాయులు ని ప్రశ్నించారు.పాఠశాల గేటును సమయానుసారం తెరువాలన్నారు.అనంతరం కంప్లైంట్ బాక్స్ ను పరిశీలించి బాక్స్ యొక్క తాళం డిఈఓ కంట్రోల్ లో ఉండవలసింది గా సూచించారు.పిల్లలు వారు తినే భోజనాలు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ అందిస్తున్నారా లేదా అని పిల్లలను అడిగి నిర్ధారించుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే విద్యార్థుల తల్లిదండ్రుల ద్వారా తన దృష్టికి తీసుకురావా లన్నారు.అనంతరం అంగన్వాడిలోని రికార్డులు పరిశీలించి పిల్లల వయసుకు తగిన వెయిట్ ఉండాలని అంగన్వాడి ఆయాను ఆదేశించారు. అనంతరం డిగ్రీ, జూనియర్ కళాశాల సందర్శించి పరిసర ప్రాంతాల్లో చెట్ల పొదల్లు లేకుండా శుభ్రంగా ఉండేలా చూడా లని కళాశాల ప్రిన్సిపాల్, హ య్యర్ ఎడ్యుకేషన్ నోడల్ అధికారి నవీన్ ను ఆదేశించారు. ఈ సందర్భయలో ఆయా కళాశాల ,డిగ్రీ కళాశాల, ఆయా స్కూలుయాజమాన్యం, టిజిఈడబ్ల్యుఐడీ ఈఈ జనార్దన్ రెడ్డి, డి ఇ రాజేందర్, ఏఈ అజీజ్ ఖాన్ తదితరులు ఉన్నారు.





# కాంగ్రెస్ చేసిన దాడికి నిరసనగా బిజెపి ధర్నా

## ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పే వరకు ఊరుకునేది లేదు

## మండలఎన్నికలకోఆర్డినేటర్ యాకిరెడ్డి

నెల్లికుదురు జనవరి 8 మేజర్ న్యూస్(సూర్య): హైదరాబాదులోనే భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయంపై రాళ్లతో కర్రలతోకాంగ్రెస్ పార్టీకి చెందిన దుండగులుదాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని మండల ఎన్నికలకోఆర్డినేటర్ రాస యాకిరెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లోభారతీయ జనతా పార్టీమండల ఎన్నికల కోఆర్డినేటర్ యాకిరెడ్డి ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసే అరాచకాలు రో జురోజుకీమితిమిరిపోతున్నాయని,ఈ దాడి పై సీఎం రేవంత్ రెడ్డి,రాహుల్ గాంధీ క్షమాపణచెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలోచందురాజు,నల్లాని పాపారావు,ధరావత్ సురేష్, నవీన్,తోటరమేష్, దుస్సయాకయ్య,తోట సురేష్, లక్ష్మణ్,మనోజ్, రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పిహెచ్సీల్లో సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి



### ప్రసవాల గణాంకాలు కనీసం రెండు శాతం అయిన పెరగాలి

### హన్మకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

హన్మకొండ ప్రతినిధి, జనవరి 08, మేజర్ న్యూస్ సూర్య: అన్ని పీహెచ్సీలలో సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి , ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగే ప్రసవాలను ఈ నెలలో కనీసం రెండు శాతం పెరిగేలా చూడాలి. హనుమకొండ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులతో బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రగతిని పీహెచ్సీ ల వారిగా సమీక్షించడం జరిగింది. అలాగే ఎవరైతే తమ యొక్క లక్ష్యాన్ని పూర్తిగా అందుకోలేదో వారు మార్చి వరకు 100% లక్ష్యాన్ని సాధించాలన్నారు. ముఖ్యంగా ప్రతి పీహెచ్సీలో నెలకు ఒక సాధారణ ప్రసవం జరిగేలా చర్యలు తీసుకోవాలని , 24/7 ఆరోగ్య కేంద్రాలు పూర్తిస్థాయిలో పనిచేయాలని సాధారణ ప్రసవాలు రెగ్యులర్గా నిర్వహించాలన్నారు. ఈ నెలలో ప్రభుత్వ ఆసుపత్రిలలో జరుగుతున్న ప్రసవాలను రెండు శాతం అదనంగా జరిగేలా



కృషి చేయాలన్నారు. సి సెక్షన్ ప్రసవాలను తగ్గించాలని అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలను ప్రోత్సహించేలా క్షేత్రస్థాయిలో సిబ్బంది అవగాహన కలిగించాలన్నారు. అసంక్రమిత వ్యాధుల రిస్క్రీనింగ్ మార్చి వరకు 100% పూర్తి చేయాలని అలాగే వారికి ఫాలోఅప్ సేవలు కూడా 100% అందించాలన్నారు. టిబి కేసులను గుర్తించేందుకు పరీక్షలు ఎక్కువగా నిర్వహించాలని ,సరియైన చికిత్స అందించాలని, చికిత్స తీసుకుంటున్న వారికి 100% ఫాలోఅప్ సేవలు అందించాలన్నారు. ఈ ఔషధీ పోర్టల్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని పిపిసీలలో మందుల కొరత లేకుండా చూడాలని అలాగే గుర్తించినటువంటి ఆసుపత్రులను జాతీయ నాణ్యత ప్రమాణాల గుర్తింపుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, వైద్యాధికారులు సిబ్బంది తమ పరిధిలోని పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్ ను రెగ్యులర్గా సందర్శించాలనరు. అలాగే పిహెచ్సిలో ఉన్నటువంటి సమస్యలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. చిన్నచిన్న అవసరమైనటువంటి రిపేర్లు, ప్లంబింగ్ ఎలక్ట్రిసిటీ సంబంధించిన కొన్ని సమస్యలను దృష్టికి తీసుకురాగా అవన్నీ డిఎంహెచ్ఓ కి సమర్పించాలని దానికి అనుగుణంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య వైద్యాధికారులు తో మాట్లాడుతూ మొదటి ప్రసవం ఆయన వారందరూ కూడా ,రెండవ కాన్పు సంబంధించి స్థానిక పిఎహెచ్సిలో వైద్యాధికారి సంప్రదించి ,పరీక్షించిన అనంతరమే ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి రిఫర్ చేయాలని సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షలు, ఎంటిపి చట్టం నియమానికి వ్యతిరేకంగా అబార్షన్లు నిర్వహించే వారి గురించి ఫిర్యాదు చేయడానికి కలెక్టరేట్లో ఫిర్యాదులు పెట్టే ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించిన కంప్లైంట్ బాక్స్, మెయిల్ ఐడిని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.అలాగే ప్రత్యేకంగా ఒక మెయిల్ ఐడిని రూపొందించడం జరిగిందన్నారు. (pndtmtpco mplaintsdmho hnkg mail.com). అలాగే 104, 181, 1098, 100 టోల్ ఫ్రీ నెంబర్లకు ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. సమీక్షా సమావేశంలో డిఎంహెచ్వో డాక్టర్ ఏ .అప్పయ్య, అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ టి మదన్ మోహన్ రావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కె విజయకుమార్, పిఓడిటిటి డాక్టర్ కే. లలితాదేవి,డిటిసిఓ డాక్టర్ హిమబిందు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఇత్యధార అహ్మద్, డాక్టర్ నాగరాజు, డెమో వి అశోక్ రెడ్డి , గణాంక అధికారి ప్రసన్నకుమార్, పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యతోపాటు

# పౌష్టికాహారాన్ని అందించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### పాఠశాల, వంటశాల గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

వరంగల్ ప్రతినిధి జనవరి8 మేజర్ న్యూస్(సూర్య): గురుకులంలో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.వరంగల్ అబ్బని కుంట యాకుబ్ పురలోనీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ను బుధవారం ఆమె తనిఖీ చేశారు. పాఠశాల గదులు,పరిసర ప్రాంతాలు, వంటగదులను, విరిగిన కిటికీలను పరిశీలించి అక్కడి అపరిశుభ్రమైన వాతావరణం చూసి అసహనం వ్యక్తం చేశారు. పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు రాంమోహన్ ను ఆదేశించారు.డైనింగ్ హాలు పరిశీలించి అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించి అను నిత్యం పర్యవేక్షించి పరిశుభ్రంగా ఉంచాలని అదేవిధంగా కిచెన్ గార్డెన్ ప్లాన్ చేసినట్లయితే పౌష్టిక ఆహారాన్ని పిల్లలకు అందించిన వాళ్ళు అవుతామని స్కూల్ యజమానాన్ని ఆదేశించారు.పాఠశాల ఆవరణలో డ్రైనేజీకి మరమ్మతులు చేయించాలన్నారు. తాళం వేసి ఉన్న మరుగుదొడ్లను వినియోగంలోకి



తీసుకురావాలన్నారు.అనంతరం విద్యార్ధులతో మాట్లాడి వారికి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని మెనూ ప్రకారం అందుతుందా లేదా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు.పదోతరగతి విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై స్ఫూర్తి పాఠాలు బోధించారు. అనంతరం విద్యార్థులకు పరీక్షా కిట్లతో పాటు డిక్షనరీస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిబిసిడిఓ పుష్పలత, ట్రైబల్ వెల్ఫేర్ డెవలప్మెంట్ అధికారి సౌజన్య, వైస్ ప్రిన్సిపాల్ మధు, తదితరులు పాల్గొన్నారు.







### సీఎం రేవంత్ రెడ్డికి ఐనవోలు జాతర ఆహ్వాన పత్రికను అందజేసిన మంత్రి కొండా సురేఖ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట.జనవరి08(మేజర్ న్యూస్ సూర్య): హైదరాబాద్ జూబ్లీహిల్ లోని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని వారి నివాసం నందు ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలు– 2025 పురస్కరించుకొని (ఈ నెల 11 నుండి 18 వరకు) జరిగే ఉత్సవాల సందర్భంగా అటవీ దేవాదాయ ధర్మాదాయ పర్యావరణ శాఖల మంత్రివర్యులు కొండా సురేఖ ఆధ్వర్యంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి వేదమంత్రాలు నడుమ శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రికను అందజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మరియు టేస్క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ఈకార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మానీ శేఖర్ రావు, కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ చోటు, జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, కర్ర హరీష్ రెడ్డి, బొమ్మినేని రాకేష్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్, కత్తి సుధీర్ గౌడ్, ఉత్సవ ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగొని ప్రభాకర్ గౌడ్ మరియు ఉత్సవ కమిటీ సభ్యులు ఆలయ ఈవో నాగేశ్వరరావు, పండితులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల**

**ఉత్పత్తి త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్**

వరంగల్ ప్రతినిధి జనవరి8 మేజర్ న్యూస్(సూర్య): రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని,ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై బుధవారం ప్రజాభవన్ నుండి రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీనాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క,దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ,ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, విద్యుత్ శాఖల సిఎండిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు.కొత్త విద్యుత్ పాలసీ,ఇంధన,గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు.ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది అన్నారు.మహిళలకు వడ్డీ లేని రుణాల తో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.సోలార్ పవర్ ప్లాంట్ లు వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు.మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్ల లో బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు.మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు.ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా




రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని,కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు.అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు.రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రధానమంత్రి పిఎం కుసుం పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడింది.ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. టి జి రెడ్కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని,దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడం మే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ జిల్లాలో మూడు ప్రాంతాల్లో 31 ఎకరాల స్థలాన్ని ఇప్పటికే గుర్తించామని,55 ఎకరాల భూమి గుర్తించి సంయుక్త తనిఖీలు నిర్వహిస్తున్నామని, మిగిలిన లక్ష్యాన్ని ఈనెల 20 లోగా పూర్తి చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో డిఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డీఓ కౌసల్యా దేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఎస్ ఈ ఎన్పిడిసిఎల్ మధుసూదన్, డిటీడబ్ల్యూ ఓ సౌజన్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయాల అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి**

పాలకుర్తి ,జనవరి 08, మేజర్ న్యూస్ సూర్య: దేవాలయాల అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్వినీ రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం, జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గంలోని వల్మిడి రామాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి పాలకుర్తి శాసనసభ్యు రాలు యశస్వినీ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవాలయాల అభివృద్ధి పనులపై దేవాదాయ శాఖ, పర్యాటక శాఖ, ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో గల వల్మిడి (దక్షిణ అయోధ్య) శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ అభివృద్ధి పనులపై శ్రద్ధ వహించాలని, అలాగే స్మృతి వనం అభివృద్ధి పనులకు టెండర్ లను పిలవాలని తెలిపారు. కడవెండి





వానకొండయ్య గుట్ట జాతర, చెన్నూరు ఆలయాల అభివృద్ధి పనులకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా ప్రతిపాదనలు పంపించాలని, పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, బమ్మెర పోతన అభివృద్ధి పనులకు వచ్చిన అభ్యర్థనల మేరకు చేపట్టాల్సిన పనులను గుర్తించాలన్నారు. దేవాదాయ శాఖ నుంచి దేవాలయాలకు కైంకర్యాల కింద వచ్చే నిధులను సరిగా ఆలయాల కార్యక్రమాలకు ఉపయోగించి, ధూప దీప నైవేద్యాలతో భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. దేవాలయాల, పర్యాటక శాఖ అధికారులు, అర్చకులు, సిబ్బంది కలిసి సమన్వయంతో పనిచేసి ఆలయాల అభివృద్ధిలో మెరుగైన ఫలితాలు అందించేందుకు సమష్టిగా కృషి చేయాలని కోరారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా దేవాలయాల పరిసరాలను, ఆలయాలను ప్రతిరోజూ పరిశుభ్రంగా ఉంచాలని, అందుకు తగిన శుభ్రతా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని దేవాలయాల అభివృద్ధికి ఆదాయ వనరులను మరింతగా పెంచేందుకు ప్రణాళికలు రూపొందించామని, పాలకుర్తి సోమేశ్వరాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, కంప్లయింట్ బాక్స్ ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. బమ్మెర పోతన అభివృద్ధి పనులకు యాక్షన్ ప్లాన్ ను తయారు చేస్తామని తెలిపారు.అనంతరం అదే నియోజకవర్గంలోని కళ్యాణ మండపాన్ని సందర్శించి, పరిశీలించారు. కళ్యాణ మండపం, డైనింగ్ హాల్, కాటేజ్ పనుల పురోగతిపై వేగం పెంచి, త్వరితగతిన మిగిలిన పనులు పూర్తిచేయాలని, మండపం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని, ఆదాయ మార్గాలను పెంచేందుకు గాను కళ్యాణ మండపాన్ని అన్ని వసతులతో సత్వరమే వాడుకలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. సమీక్ష సమావేశంలో ఆర్డీవో వెంకన్న, తహసీల్దార్ శ్రీనివాస్, దేవాదాయ, పర్యాటక, ఇతర సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలి



## డైవర్షన్ రాజకీయాలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

### ములుగు జడ్పీ మాజీ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ

### ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి

తాడ్వాయి జనవరి 07మేజర్ న్యూస్ సూర్య: అబద్ధాల కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ములుగు జడ్పీ మాజీ చైర్పర్సన్ బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి పిలుపునిచ్చారు.మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ సన్నిధిలో మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బడే నాగజ్యోతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కానీ ఆరు గ్యారెంటీలను ఇస్తామని ప్రజలను మోసం చేశారన్నారు. పాలన చేతకాని రేవంత్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.ప్రజలను ప్రతి పథకానికి దరఖాస్తులు ఇవ్వాలని నిత్యం అయోమయానికి గురిచేస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాల్లో నిలదీయాలని పిలుపునిచ్చారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు టీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమయత్వం కావాలని ములుగు జిల్లాలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకునే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దండగుల మల్లయ్య,మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గం రమణయ్య, మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్లు కాక లింగన్న,రేగ నరసయ్య, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దిడ్డి మోహన్ రావు,మాజీ జెడ్పిటిసి రామసాయం శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాయం నరసింహారావు,సీనియర్ నాయకులు పత్తి గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు చి డం బాబురావు మేడారం, గొంది శ్రీధర్ ఊరటం, సిద్ధబోయిన శివరాజు నార్లాపూర్,ఊకె మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కూనూర్ గ్రామపంచాయతీ కారోబార్ చేతివాటం

### గ్రామస్తుల ఫిర్యాదు బయటకు వచ్చిన బాగోతం

### నకిలీ బిల్లు బుక్కులతో గ్రామపంచాయతీ డబ్బులు స్వాహా

### విధుల నుంచి తొలగించిన ఎంపిడిఓ

### ఉన్నత అధికారులకు ఫిర్యాదు

### విచారణ చేపట్టిన అధికారులు

జఫర్ గడ్, జనవరి 8 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని కూనూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కారోబార్ గా పనిచేస్తున్న యదనాల క్రాంతి కుమార్ యాదవ్ గత పది పదకొండు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్నారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన ఇంటి రసీదులు నల్ల బిల్లులు చెల్లించాల్సిన బిల్లు బుక్కులను నకిలీ బుక్కులు తయారుచేసి గ్రామ పంచాయతీకి రావాల్సిన నగదును తన సొంత అవసరాలకు వాడుకున్నట్లు తెలిసింది. గ్రామస్తుల ఫిర్యాదుతో కరోబార్ బాగోతం బయటపడింది. వెంటనే పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ స్పందించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.విధుల నుంచి తొలగించి విచారణ చేపట్టాం: ఎంపీడీవో సుమన్ కారోబార్ క్రాంతి కుమార్ నకిలీ బిల్లుల సంబంధించి వెంటనే ఆయనను విధుల నుంచి తొలగించామని అదేవిధంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారి ఆదేశాలతో ఆదేశాలతో 10 సంవత్సరాలుగా కారోబారుగా ఎన్ని నిధులు దిగమింగాడు అనేదానిపై లోతుగా విచారణ చేస్తున్నట్లు ఎంపీడీవో సుమన్ తెలిపారు.

**పూర్తిస్థాయి విచారణ చేయాలి గ్రామస్తుల డిమాండ్**

కారోబార్ క్రాంతి కుమార్ యాదవ్ 10 11 సంవత్సరాలుగా గారోబార్గా విధులు నిర్వహిస్తూ ఉన్నాడు. అదేవిధంగా గత ఐదు సంవత్సరాలు టిఆర్ ఎస్ పాలనలో ఆయన భార్య ఉపసర్పంచ్ గా విధులు నిర్వహించారు. ఈ కాలంలో ఇంకెన్ని నిధులు దుర్వినియోగం చేశాడని దానిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి తీసుకున్న డబ్బులను రికవరీ చేసి మరెవరు ఇలాంటి పని చేయకుండా చూడాలని గ్రామస్తుల డిమాండ్ చేస్తున్నారు.బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఒక నకిలీ బుక్కును కార్యదర్శికి అందించినట్లు తెలిసింది. నకిలీ బిల్లు బుక్ ల వ్యవహారంపై సూర్యప్రతినిధి వివరణ పంచాయతీ కార్యదర్శిని ఆ వివరణ కోరగా వెయ్యి రూపాయలు 1500 రిసిప్ట్ కలిగిన రెండు బిల్లు బుక్కులను గుర్తించినట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ తెలిపారు. పూర్తిస్థాయి విచారణ ఉన్నత అధికారులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దాట్ల అశోక్, బుల్లే సురేష్, కూటర్ నరసయ్య, అబ్రబోయిన ముసలయ్య, సకినాల కొమురయ్య, మూల మహేష్, పిట్ట వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## అంతరించిపోతున్న ఏకలవ్య జాతి కులవృత్తిని కాపాడండి

### టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన రాయపురం

### ఈత బరిగలతో చేసిన బుట్టను అందజేసిన సాంబయ్య



ఐనోవోలు,08జనవరి(మేజర్ న్యూస్ సూర్య): అంతరించిపోతున్న ఏకలవ్య జాతి కులవృత్తిని కాపాడాలని టీపీసీసీ ఎస్టీ విభాగం మాజీ కో ఆర్డినేటర్ రాయపురం సాంబయ్య కోరారు.బుధవారం హైదరాబాద్ లోని గాంధీభవన్ లో టీపీసీసీ ఎస్టీ విభాగం మాజీ కో ఆర్డినేటర్ రాయపురం సాంబయ్య తన తల్లిదండ్రులు స్వయంగా ఈత బరిగతో అల్లిన బుట్టను టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రంలో సంస్కరణ వలన ఎరుకల జాతి యొక్క కుల వృత్తి కనుమరుగైపోయిం, ఆర్థికంగా,సామాజికంగా వెనుకబడిపోయిందని, ఈ వర్గం ఎస్టీ రిజర్వేషన్ లో ఉందని,కనీసం మానవత్వం ఉన్న మనుషులుగా ఈ జాతిని గుర్తించి అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు తెలిపారు.



# ప్రతి ఒక్కరూ వాహన చట్టం నిబంధనలు పాటించాలి

### పస్రా ఎస్ఐ అచ్చ కమలాకర్



గోవిందరావుపేట, జనవరి 8 (మేజర్ న్యూస్ సూర్య) : ప్రతి ఒక్కరూ వాహన చట్టం నిబంధనలను పాటించాలని పసర ఎస్సై కమలాకర్ సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నెల రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం నేరమని అన్నారు. బైక్ మీద వెళ్ళేటప్పుడు హెల్మెట్ తప్పకుండా పెట్టుకోవాలని, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ మాట్లాడటం, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. మైనర్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమని, ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్, నిర్లక్ష్య పూరితమైన రాష్ డ్రైవింగ్ చట్టపరంగా నేరమని అన్నారు. వాహనాలలో పరిమితికి మించి ప్రజలు తీసుకెళ్లకూడదని సూచించారు. ప్రజలందరూ రోడ్డు ప్రమాదాల నివారణకు తమ వంతు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

## తాటి చెట్లు పీకిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్




టేకుమట్ల జనవరి 08 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని కుందనపల్లి గ్రామ శివారులో ఉన్న ఇరువై తాటి చెట్లను పీకిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. మండలంలోని కుందనపల్లి గ్రామంలో సుంకరి పూర్ణచంద్రరావు, సుంకరి శ్రీనివాసరావు లు తాటి చెట్లను జెసిబి తో పీకించడం జరిగిందని, అట్టి విషయమై వారిని వివరణ అడగగా సమాధానం చెప్పలేక దాటవేస్తూ మీకు దిక్కున చోట చెప్పుకోండి అని గౌడ కులస్తులను గౌరవపరుస్తూ మాట్లాడడం సరైనది కాదని సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న గీత కార్మికులందరూ వృత్తినే నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నారని, తమ జీవనోపాధి అయిన తాటి చెట్లు తొలగించడం( పీకి వేయడం ) చాలా బాధాకరమని, అట్టి దుశ్చర్యకు పాల్పడిన వ్యక్తులపై చట్టపైన చర్యలు తీసుకోవాలని సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ సంబంధిత ఉన్నతాధికాలను కోరారు. ఆయన వెంట గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



రేగొండ,జనవరి 08,మేజర్ న్యూస్(సూర్య): రేగొండ మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించారు. మండల కేంద్రంలోని ఇప్పకాయల సరోజన ఇటీవల మృతి చెందగా ఎమ్మెల్యే గండ్ర వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతురాలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బంది గడ్డం కిషన్ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు రొంటాల సదానందం పెరాలిసిస్ వ్యాధితో బాధపడుతుండగా ఎమ్మెల్యే జిఎస్ఆర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ పరామర్శల కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మి రవి, మాజీ ఎంపీటీసీ మైస బిక్షపతి, మండల బీసీ సంఘం నాయకులు బొల్లెపల్లి చంద్రమౌళి గౌడ్, గండ్ర సత్తన్న యువనేత ఏనుగు రవీందర్ రెడ్డి, నాయకులు రవి, మైస సంజీవ్, మేకల రవికుమార్, అన్నారపు వెంకట్ రెడ్డి, సామల సురేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# జడ్పిహెచ్ఎస్ లో టిపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ




వేలేరు జనవరి 08 సూర్య న్యూస్ : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎంఇఓ మొగిళిచర్ల చంద్రమౌళి ఆవిష్కరించారు. బుధవారం మండలంలోని వేలేరు జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో టిపిటిఎఫ్ క్యాలెండర్ ను ఎంఇఓ మొగిళి చర్ల చంద్రమౌళి ఆవిష్కరించి కమిటీ సభ్యులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం ఎ జ్ఞానేశ్వర్, పాఠశాల ఉపాధ్యాయులు టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు జి.సదయ్య,ప్రధాన కార్యదర్శి బి. హరిలాల్, ఉపాధ్యక్షులు ఆర్. వెంకటస్వామి, కార్యదర్శి రమేష్, జిల్లా కౌన్సిలర్లు ఎండి.అబ్దుల్ సత్తార్, డి.సదానంద తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



చిట్యాల, జనవరి 8 మేజర్ న్యూస్: టీఎస్ యుటిఎఫ్ సంఘ బాధ్యులు ఉపాధ్యాయుల సమక్షంలో యుటిఎఫ్ డైరీ క్యాలెండర్ లను బుధవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు పెద్దపల్లి యోగేంద్ర చారి మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే పి ఆర్ సి ని అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న వివిధ బిల్లులన్నింటిని చెల్లించాలని, స్థానికత కోల్పోయిన 317 జీవో బాధితులకు స్థానికత కల్పించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పాముకుంట్ల తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి బండారి సదయ్య, ఉపాధ్యక్షులు బోడ అనిల్ కుమార్, ఎం నవత, కోశాధికారి ఎస్ చిరంజీవి పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడే గొంతు ఆపేందుకే కేటీఆర్ పై అక్రమ కేసులు



### ఖబర్దార్ రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలసీ మానుకో

### బిఆర్ఎస్ పార్టీ మాజి ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

వేలేరు జనవరి 08 సూర్య న్యూస్ :కేటీఆర్ పై అక్రమ కేసులతో బీ ఆర్ఎస్ పార్టీని భయపెట్టలి అనుకుంటే అది రేవంత్ రెడ్డి మూర్ఖత్వమే అని మాజి బిఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు.వేలేరు మండలం లోని పిచరా గ్రామం లోని నియోజకవర్గ ఎస్సీసిఎల్ కో ఆర్డినేటర్ కొయ్యడ మహేందర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ మాజి ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మాట్లాడుతూ అడ్డంగా 50 లక్షలతో కెమెరా ముందు దొరికి జైలు కు వెళ్లి వచ్చిన రేవంత్ రెడ్డి,ఎలాగైనా కేటీఆర్ ని జైలులో వేయాలి అనే ప్రయత్నాలు తప్ప,ఎక్కడ అవినీతి జరగలేదని ఉద్యమంలోనే యెన్నో ఆటుపోట్లు ఎదురుకొని ప్రత్యేక రాష్ట్రం సాధించిన కేసిఆర్ సైనికులం మేము అని కేటీఆర్ కి రక్షణ కవచం లా ఉంటామని హెచ్చరించారు రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలు అమలు గురించి ఆలోచించడం మానేసి,ఆరు అక్రమ కేసుల గురించి ఆలోచిస్తున్నారని మండిపడ్డారు.. హైదారాబాద్ విశ్వ నగరాన్ని ప్రపంచమే అబ్బురపడేలా చేసిన నాయకుడు కేటీఆర్ అని ప్రజల సమస్యల పైన పోరాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే కేటీఆర్ పై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.ఫార్ములా ఈ కార్ రేస్ లో అసలు ఎక్కడ అవినీతి జరగలేదు,హైదారాబాద్ ఖ్యాతి నీ ప్రపంచానికి తెలిసేలా చేసిన నాయకుడు కేటీఆర్ అని రేవంత్ రెడ్డి ఎన్ని డైవర్షన్ పాలిటిక్స్ చేసిన ,బీ అర్ ఎస్ పార్టీ ప్రతి పక్షంగా ప్రజల సమస్యలపై పోరాడుతూనే ఉంటుంది,ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు వెంటాడుతూనే ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమం లోమండల అధ్యక్షుడు నర్సింహారావు, యూత్ అధ్యక్షుడు సురేష్, నాయకులు జానీ, మారబోయిన రాజు, ఇట్టబోయిన సంపత్, సూత్రపు సంపత్, ఆదరి వెంకన్న,పోలు తిరుపతి,కళ్యాణ్ జానీ, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ

కాటారం, జనవరి 08, మేజర్ సూర్య న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ అన్నారు. బుధవారం రెండవ రోజు మాదిగ దండోరా యాత్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల చంద్రమౌళి, బిజెపి నాయకులు చల్ల నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబాల చంద్రమౌళి మాదిగ పాల్గొని ఏ దేశంలో వెనుకబడిన వర్గాలకు న్యాయం జరగాలని సదుద్దేశంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రిజర్వేషన్ కల్పిస్తే ఆ రిజర్వేషన్లు కొందరు సంపన్న వర్గాలే ఎక్కువ ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారని ఇలా కాకుండా 59 కులాలకు సమ న్యాయం జరగాలని మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాల నుండి సుదీర్ఘ పోరాటం చేస్తుంటే ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో ఉన్న కేసు చిక్కుముడు చూపి కోర్టులో ఉన్నదని మభ్యపెట్టి కాలం గడుపుతున్న సమయంలో ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టు ఎస్సీలు వర్గీకరణ సమన్యాయమని రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ చేసుకునే వీలు ను కల్పిస్తే సుప్రీంకోర్టు కేసు వెలువడిన మరుక్షణమే రేవంత్ రెడ్డి దేశంలోనే మొట్ట మొదటిగా వర్గీకరణ చేస్తానని మాట తప్పి మోసం చేశారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కమిషన్ పేరుతో కాలయాపన చేస్తే ఊరుకునేది లేదని చావు డబ్బు కొట్టకముందే వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి



సీనియర్ నాయకులు గాజుల బిక్షపతి మాదిగ, బొల్లి బాపు మహాదేవపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ , ఎమ్మార్పీఎస్ కాటారం మండలం గౌరవ అధ్యక్షులు చిట్యాల సమ్మయ్య, మాదిగ పుట్టపర్తి శ్రీనివాస్ మాదిగ, మంతెన సతీష్ మాదిగ ,చంద్రయ్య మాదిగ ,మంతెన శ్రీధర్ మాదిగ ,ప్రధాన కార్యదర్శి మంతెన శీను మాదిగ, రాజబాబు, చీపెల్లి చిన్ని మాదిగ, గద్దల మహేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన గణపురం

### ఊరేగింపుగా శబరిమలై బయలుదేరిన మాలాధారణ భక్తులు

### ఘనంగా వీడ్కోలు పలికిన కుటుంబ సభ్యులు

గణపురం,జనవరి 08 మేజర్ న్యూస్ సూర్య: అయ్యప్ప నామస్మరణతో బుధవారం గణపురం మార్మోగిపోయింది అయ్యప్ప మాల ధారణ భక్తులు ఇరుముల్లు కట్టుకొని మకర జ్యోతి దర్శనానికి శబరిమల బయలుదేరి వెళ్లారు. ఉదయం శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో వరంగల్ కు చెందిన కరుణాకర్ గురు స్వామి చేతుల మీదుగా ఇరుముల్లు కట్టుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గణపురం మండల కేంద్రానికి చెందిన మార్క భద్రక్క, రమేష్ గౌడ్ దంపతుల కుమారుడు మార్క సాయి గౌడ్ ఆధ్వర్యంలో మహా అన్నదానం భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. బిక్ష కార్యక్రమం అనంతరం డీజే ఏర్పాటు చేసి కుటుంబ సభ్యులు వెంటరాగా ఇరుముల్లు నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా గ్రామ పొలిమేరల వరకు తరలి వెళ్లారు. శబరిమల వెళుతున్న 25 మంది అయ్యప్ప మాలధారణ భక్తులకు కుటుంబ సభ్యులు, బంధువులు ఈ సందర్భంగా ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు యామ సుధీర్, మామిండ్ల కృష్ణస్వామి గౌడ్ మామిండ్ల మోహన్ గౌడ్ గుర్రం తిరుపతి గౌడ్ స్వాములు ఆవుల కిరణ్ పటేల్ సూర్యదేవర కార్తిక్, మార్క సాయి గౌడ్, లావుడ్య వినోద్, తాళ్లపల్లి హర్షవర్ధన్ గౌడ్, తిప్పని కుశాల్ గౌడ్, చెలుమల్ల ప్రవీణ్, పబ్బ రాకేష్, దుర్గం రోహిత్ తదితరులు ఉన్నారు.







### ప్రియాంక గాంధీపై అవమానకర వ్యాఖ్యలు చేసిన బీజేపీ నాయకులు రమేష్ బిటోరి

## మహిళా లోకానికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ డిమాండ్

తాడ్వాయి జనవరి 07మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర ఆధ్వర్యంలో బీజేపీ నాయకుల ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ మహిళను దేవతల పూజించే మన దేశంలో హిందూ మతం పేరు చెప్పుకుంటూ మహిళను అగౌరవ పరిచే వ్యాఖ్యలు చేసే బీజేపీ నాయకులను వెంటనే బీజేపీ పార్టీ నుండి బర్తరఫ్ చేయాలని,రాత్రికి రాత్రే సీతక్క ఫ్లెక్సీలను చింపేస్తు రాక్షస ఆనందం పొందుతున్న బీజేపీ నాయకులను వెంటనే అదుపులోకి తీసుకొని చట్టరీత్య తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తాడ్వాయి పోలీస్ స్టేషన్లో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భముగా బొల్లు దేవేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియాంక పైఅవమానకర వ్యాఖ్యలు చేసిన బీజేపీ నాయకులు రమేష్ బిటోరీ వ్యాఖ్యలు యావత్తు మహిళా లోకానికి సిగ్గు చేటని అన్నారు. హైందవ మతం అంటేనే మహిళలను దేవతల పూజించే మతం అని, అలాంటి మతాన్ని అడ్డుపెట్టుకుని అధికారంలోకి వస్తున్న బీజేపీ పార్టీ మహిళలను నీచంగా చూడడం దురదృష్టకరమని అన్నారు.బీజేపీ పార్టీ హిందూ మతానికి కట్టుబడి ఉంటే సాటి మహిళను అగౌరవ పరిచేలా అవమానకర వ్యాఖ్యలు చేసిన రమేష్ బిటోరి బీజేపీ పార్టీ నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.మన దేశాన్ని కూడా భారత మాత అని పిలుచుకుంటాం అని, అలాంటి మహిళపై అసభ్యకరంగా వ్యాఖ్యలు చేయడం నిజంగా సిగ్గుచేటని వెంటనే సీతక్క ఫ్లెక్సీలను చింపిన భాజాపా గూండాలను వెంటనే కనిపెట్టి చట్టరీత్య తగు




చర్యలు తీసుకోవాలని కుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చుపటేల్,సహకార సంఘం సొసైటీ అధ్యక్షులు పులి సంపత్, ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండి. ముజాఫర్, మాజీ సహకార సంఘం అధ్యక్షులు పాక సాంబయ్య,సహకార సంఘం పాలకవర్గ సభ్యులు రంగరబోయిన జగదీశ్, మాజీ ఎంపీటీసీ ఇర్సవడ్ల నారాయణ, సీనియర్ నాయకులు బండారి చంద్రయ్య,గ్రామ కమిటీ అధ్యక్షుడు పాక రాజేందర్, మండల నాయకులు ఆలేటి జైపాల్ రెడ్డి, భూపతి జనార్ధన్, జాజ శివ, వంగరి సదానందం, కుంజ నారాయణ, పులి రవి, కల్తి రమేష్, యువజన నాయకులు కోరం నందు, ఇర్ప నర్సింగరావు తదితరలు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి

## చిత్రపటానికి పాలాభిషేకం



స్టేషన్ ఘనపూర్, జనవరి 8,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం చాగల్లు గ్రామ శివారున గల పంప్ హౌస్ వద్ద మాజీ ఉప ముఖ్య మంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం దేవాదుల నీటిని విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రుతండా గ్రామస్తులు ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాదుల సృష్టికర్త,నియోజక వర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కడియం శ్రీహరి నిత్యం రైతులకు అండగా నిలబడుతూ వారి సంక్షేమానికి కృషి చేస్తున్నారని అన్నారు.పంటలు ఎండిపోకుండా సాగు నీటిని విడుదల చేసిన రైతుల పంటలను కాపాడడానికి ఆయన చేస్తున్న కృషికి రైతులు ఎల్లప్పుడూ రుణపడిఉంటారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బానోతు గణేష్, మాలోతు శంకర్,బానోతు సంతోష్,బానోతు సురేష్,మాలోతు సంపత్,నునావత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### పులిగిల్ల ప్రాథమిక పాఠశాలలో హెచ్ ఎం వి పి వైరస్ పై అవగాహన సదస్సు

### పాల్గొన్న హెల్త్ అసిస్టెంట్ కిషోర్ కుమార్..



పరకాల రూరల్ జనవరి 8 మేజర్ న్యూస్ నడి కూడ మండలం పులిగిల్ల గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్ ఎం వి పి వైరస్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర హెల్త్ అసిస్టెంట్ కిషోర్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ సమతుల్య ఆహారం తీసుకోవాలని, ప్రతిసారి చేతులు శుభ్రంగా కడుకోవాలని సూచించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు పుల్యాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచినీరు బాగా తాగాలని బహిరంగ ప్రదేశాలలో మాస్క్ ధరించాలని ,చేతులు శుభ్రంగా కడుకోవాలని చెప్పడం జరిగింది . సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్ మాట్లాడుతూ జలుబు దగ్గుతో బాధపడుతున్నవారు మాస్క్ ధరించాలని పరిశుభ్రంగా చేతులు సబ్బుతో కడుక్కోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ అసిస్టెంట్ కిషోర్ కుమార్ మరియు ఆశ వర్కర్ తిరుమల మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్ రెడ్డి మరియు సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్ ,కవిత, ఆదిలక్ష్మి, ప్రదీప్, రాజేష్ మరియు అంగన్వాడి టీచర్లు పాల్గొనడం జరిగింది .

### ప్రజా పాలన అంటే దాడులు చేయడమేనా ?

### బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి రాంబాబు నాయక్




గూడూరు జనవరి 8 మేజర్ న్యూస్( సూర్య ): ప్రజా పాలన అంటే దాడులు చేయడమేనా అని గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి రాంబాబు నాయక్ అన్నారు మంగళవారం రోజున భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ గుండాల దాడిని ఖండిస్తూ బుధవారం మండల కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి రాంబాబు నాయక్ మాట్లాడుతూ ప్రజలకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఆరు హామీలను అమలు చేయడం చేతకాక ప్రజలదృష్టి మళ్లించడం కోసం కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలు చేస్తుందని రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందో లేదో కూడా తెలియని పరిస్థితి నెలకొందని నిజంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు దమ్ము ధైర్యం ఉంటే హామీల పేరిట తెలంగాణ ప్రజలను మోసం చేసినటువంటి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం గాంధీభవన్ మందు ధర్నా చేయాలని మీరు నిజంగా ప్రజల పక్షాన ఉన్నట్లయితే సచివాలయాన్ని ముట్టడించండి కానీ ప్రజల పక్షాన కొట్లాడే ప్రతిపక్షాల పైన అక్రమ దాడులు ఎందుకు ? భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సహనాన్ని పరీక్షించవద్దని బిజెపి ప్రతి ఒక్క కార్యకర్త ఒక్కొక్క నిప్పు కనికరం తో సమానమని బిజెపి కార్యకర్తలతో పెట్టుకుంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాడి మసైపోవడం ఖాయమని గుండాల మాదిరిగా దాడి చేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై కఠిన చర్యలు తీసుకోవాలి. లేదంటే జరిగే పరిణామాలను మీరే బాధ్యత వహించాలని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు రసమల్ల వెంకటేశ్వర్లు. బత్తుల లక్ష్మన్. పడాల నాగరాజు. కోరే అనిల్. పుట్ట ఐలయ్య. చేల్పూరి రాజు. నల్గొండ అనిల్. బానోత్ శ్రీనివాస్. పాపని శ్రీనివాస్.తేజవత్ దేవిలాల్.. తదితర నాయకులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో దొంగతనాన్నిచేదించిన పోలీసులు










### -బంగారం వెండి మరియు నగదు మొత్తం 26,50000 స్వాధీనం

### -చోరీ కి పాల్పడిన వ్యక్తి అరెస్టు

### -పోలీస్ సిబ్బందిని అభినందించిన ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 8,మేజర్ న్యూస్ (సూర్య ):మహబూబాబాద్ జిల్లా లో సంచలనం సృష్టించిననర్సింహులపేట మండల కేంద్రం లో జరిగిన భారీ చోరీ కేసును 24 గంటల్లో మహబూబాబాద్ జిల్లా పోలీసులు చేదించారు. చోరీ కి పాల్పడిన వ్యక్తి ని అరెస్టు చేసి 17 లక్షల 60 వేల రూపాయల విలువైన బంగారం,వెండి ఆభరణాలు,8 లక్షల 90 వేల నగదు ను స్వాధీనం చేసుకున్నట్లుజిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ తెలిపారు. మహబూబాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన



విలేకరుల సమావేశం చోరీ అరెస్టు వివరాలను జిల్లా ఎస్పీ వెల్లడించారు.కేసును చేదించిన పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించి, నగదు పురస్కారాలను అందజేశారు.నర్సింహుల పేట మండల కేంద్రానికి చెందిన ఎర్నాగి. సీతారాములు మధ్యాహ్నం సమయం లో ఇంటికి తాళం వేసి పరిచయస్తుడి ఇంటికి భోజనానికి వెళ్ళాడు.1 గంట తరువాత భోజనం చేసి ఇంటికి వచ్చే సరికి ఇంటి తాళాలు పగలగొట్టి.. ఇంట్లోని విలువైన బంగారం , వెండి ఆభరణాలు , నగదు చోరీకి గురికావడం తో బాధితుడి కుమారుడు నర్సింహుల పేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు.కేసు నమోదు చేసుకొని సంఘటనా స్థలానికి చేరుకున్న స్థానిక పోలీస్ లు,సి.సి.ఎస్ పోలీస్ సిబ్బంది అన్ని కోణాల్లో పరిశీలించి విచారణ చేపట్టారు.సీతారాములు మధ్యాహ్నం ఎవరి ఇంటికిహొభోజనానికి వెళ్ళాడు.ఆ సమయం లో ఆ ఇంటి వద్ద ఎవరెవరు ఉన్నారు అనే కోణంలో విచారణ చేసారు.భోజనానికి ఆహ్వానించిన కోటగిరి రవి ని అనుమానించి అదుపులోకి తీసుకొని పోలీస్ శైలిలో విచారించారు. వెంటనే చేసిన నేరాన్ని రవి ఒప్పుకున్నాడు.చోరీ చేసిన సొత్తు ను భావి వద్ద దాచినట్లు పోలీసులకు చెప్పాడు. వెంటనే పోలీసులు బావి వద్దకు చేరుకొని చోరీ చేసిన 17 లక్షల 60 వేల రూపాయల విలువైన బంగారు,వెండి ఆభరణాలు ,8 లక్షల 90 వేల నగదు ను స్వాధీనం చేసుకుని రవి ని రిమాండ్ కు తరలించారు. ఈ సమావేశంలో తొర్రూరు డీఎస్పి కృష్ణ కిషోర్,సిఐ లు , ఎస్సైలు పాల్గొన్నారు.సిసిఎస్ ఇన్స్పెక్టర్ హత్తి రామ్, సీఐ మరిపెడ, ఎస్ఐ నరసింహుల పేట, సిసిఎస్ ఎస్ఐ తాహెర్ బాబా మరియు సిబ్బందిని అభినందిచారు.

# నిషేధిత చైనా మాంజా ను అమ్మిన, వినియోగించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు



**కొత్తగూడ ఎఫ్ ఆర్ ఓ వజహత్.**

కొత్తగూడ జనవరి 08 (మేజర్ న్యూస్ (సూర్య)ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కొత్తగూడ రేంజ్ ఆఫీసర్ వజహత్,పేర్కొన్నారు.బుధవారం నాడు మండల కేంద్రంలో అటవీ శాఖ అధికారుల ఆధ్వర్యంలో చైనా మాంజా విక్రయాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగూడ రేంజ్ ఆఫీసర్ వజహత్ మాట్లాడుతూ చైనా మంజాతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందన్నారు.చైనా మాంజా తో తలెత్తే అనర్థాల పై అందరికి అవగాహన కలిగి ఉండాలని ,నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయని అన్నారు.జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని అన్నారు.ఈ యొక్క చైనా మాంజా ను అమ్మినా, రవాణా చేసినా సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లకు గాని డయల్ 100 గాని ఫోన్ చేసి తెలపాలి అని సూచించారు.ఈ కార్య్రమంలో సెక్షన్ ఆఫీసర్ రాజేష్, బీట్ ఆఫీసర్లు అశోక్, రాకేష్, శ్రీనివాస్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు కృషి చేస్తున్న టిపిటిఎఫ్




**మండల వైద్యాధికారి నెల్లుట్ల జానకి**

తరిగొప్పుల డిసెంబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య)ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న తెలంగాణ ప్రోగ్రెసివ్ షచర్స్ ఫెడరేషన్ అని తరిగొప్పుల మండల విద్యాధికారి నెల్లుట్ల జానకీ అన్నారు బుధవారం రోజున మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రోగ్రెసివ్ షిచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు పాఠశాలతో పోటీ పడుతున్నామన్నారు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు అహర్నిశములు కృషి చేయడం అభినందించదగ్గ విషయమని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు కార్యదర్శులు కొండ శ్రీనివాస్ సంపత్ జిల్లా కార్యదర్శి కొయ్యాడ శ్రీరాములు ఉపాధ్యక్షులు జయేందర్ యూసఫ్ నాగరాణి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# కేటీఆర్ కు శుభాకాంక్షలు తెలిపిన చల్లా వెంకటేశ్వర్ రెడ్డి

హసన్పర్తి, జనవరి 8, మేజర్ న్యూస్ (సూర్య). బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను బుధవారం ఆయన నివాసం లో కలసి పూల మొక్క ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్ష లను బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. అనంతరం కేటీఆర్ ప్రజా సమస్యల పై నిరంతరం పోరాటం చేయాలని సామాన్యులకి అండగా ఉండాలని సూచించినట్టు వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ లో రానున్న స్తానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కు కృషి చేయలని కోరినట్టు తెలిపారు. కాంగ్రెస్ అరాచక పాలన ను ప్రజలు కోరుకోవడం లేదని అన్నారు. కేసీఆర్ పదేండ్ల పాటు చేసిన సంక్షేమాన్ని గుర్తు చేసుకుంటున్నారన్నారు పార్టీ కి అండగా ఉన్న వారికీ భవిష్యత్ లో సముచిత స్థానం కల్పిస్తానని హామి ఇచ్చినట్టు తెలిపారు. ఆయన వెంట చిర్ర సుమన్, రవీందర్ , తదితరులు ఉన్నారు.



# విద్యుత్ మోటార్ల వైర్లు చోరీ



కురవి, జనవరి 8,మేజర్ న్యూస్ (సూర్య ):మండలంలోని స్టేషన్ గుండ్రాతి మడుగు గ్రామంలోని వ్యవసాయ పొలాలకు సంబంధించిన విద్యుత్ మోటార్ల వైరును గుర్తు తెలియని దుండగులు మంగళవారం రాత్రి అపహరించుకుపోయారు. బాధితులు తునగర్ రాజేష్ బుధవారం పోలీసులకు పిర్యాదు చేశామని తెలిపారు. అర్ధరాత్రి వేళ పొలాల వద్ద ఎవరూ లేకపోవడాన్ని గమనించిన దొంగలు చోరీ చేసినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా ఇలాంటి చోరీ ఘటనలు జరిగాయని, పోలీసులు స్పందించి దొంగలను పట్టుకోవాలని కోరుతున్నారు.

# అవార్డు గ్రహీతకు సన్మానం



కురవి, జనవరి 8,మేజర్ న్యూస్ (సూర్య ):కురవి మండల కేంద్రానికి చెందిన మలిదశ ఉద్యమ కారులు కిన్నెర మల్లయ్య సావిత్రి బాయి పూలే ఎక్సలెంట్ అవార్డు అందుకున్న సందర్బంగా బుధవారం కురవిమండల ప్రముఖులు మల్లయ్య ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్, టియు డబ్ల్యూజె ఐజెయు జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, తెలంగాణ మాల జర్నలిస్ట్ ల సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేతమళ్ళ సహాదేవ్, మాజీ ఎంపిటిసి చిన్నం భాస్కర్, బిఆర్ఎస్ కురవి మండల సీనియర్ నాయకులు కొణతం విజయ్, బిఆరెస్ సీనియర్ నాయకులు ఇరుగు వెంకన్న, బిఆరెస్ మండల సోషల్ మీడియా అధ్యక్షుడు మాలోత్ సూర్య, మాజీ వార్డు మెంబర్ ఆమెడ మల్లికార్జున్, సీనియర్ పాత్రికేయులు పిడమర్తి ఉపేందర్, పెద్దబోయిన శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా మేనేజర్ బత్తిని మహేష్



కొత్త గూడ జనవరి 08(మేజర్ న్యూస్(సూర్య )కొత్తగూడ మండలం లో ఉన్న అత్యవసర వాహనాలు ఐన 108,102,1962 వాహనాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా మేనేజర్ బత్తిని మహేష్ వాహనాల పని తీరు, రికార్డ్ మెయింటేనెన్స్, ఎక్సపైరిడ్ మందుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, పైలట్ లకు కే ఎం పి ల్ పెంచాలని సూచించారు. అలాగే కేసు తీసుకున్న వెంటనే క్షతగాత్రుల దగ్గరికి వెళ్లి వాళ్లకు భరోసా ఇవ్వాలని సూచించారు. 102 వాహనంలో బెనిఫిషర్స్ సంఖ్య పెంచాలని కెప్టెన్ లకు సూచించారు. అలాగే 1962 పశుసంచార వాహనం యొక్క పని తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమం లో పైలట్ లు వెంకటేశ్వర్లు, సందీప్,కెప్టెన్ లు ముస్తా మహ్మద్, ఈ ఎం టి లు దస్రు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న వైద్య విద్యార్థులు

### మెడికల్ కళాశాలలో అస్వస్థతకు గురైన ఆవు

### విద్యార్థులు స్పందనను అభినందించిన స్థానికులు





హన్మకొండ ప్రతినిధి, జనవరి 08, మేజర్ న్యూస్ సూర్య:కాకతీయ మెడికల్ కళాశాల వైద్య విద్యార్థులు వెటర్నరీ డాక్టర్లుగా మారి మానవత్వం చాటుకున్నారు.కాకతీయ మెడికల్ కళాశాల ప్రాంగణంలో తీవ్ర అస్వస్థతకు గురైన ఒక ఆవు గర్భంతో ఉన్నట్లు గమనించారు. ప్రసవ వేదనతో బాధపడుతూ నేలపై పడుకొని అరుస్తుండడాన్ని గమనించి వెంటనే ఆవు వద్దకు చేరుకొని వెటర్నరీ నిపుణుడిని వీడియో కాల్ ద్వారా సంప్రదించారు. వెటర్నరీ నిపుణుడు వీడియో కాల్ లో చెపుతున్న నియమాలను పాటిస్తూ ఆవు ప్రసవాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ప్రసవం తర్వాత ఆవు ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలిపిన గోపాలమిత్ర సభ్యులు.సరియైన సమయంలో ఆవును కాపాడి ప్రసవానికి తోడ్పడిన వైద్య విద్యార్థులను స్థానికులు అభినందించారు.

## ఉపాధ్యాయుల దాతృత్వం

### పాఠశాలకు రూ.10 వేల విలువైన వస్తువుల విరాళం



కేసముద్రం,జనవరి 8, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలంలోని ఎంపీపీఎస్ వాచ్య తండ పాఠశాలకు ఉపాధ్యా యులు గీతా జ్యోతి,ఎన్. పద్మ లు రూ.10 వేల విలువైన స్పీకర్,ఫ్యాన్, వాటర్ బాటిల్స్, గ్లాసెస్ అండ్ క్రాఫ్ట్ పేపర్స్ తదితర వస్తువులను విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాలకు విచ్చేసిన ఎంఈఓ కాలేరు యాదగిరి మాట్లాడుతూ.. దాతల నుండి విరాళాలు సేకరించి ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమానికి హాజరైన తాళ్ళపూస పల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కోట కనకయ్య మాట్లా డుతూ.. కృత్యాధార బోధన చేపట్టాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యుపీఎస్ రంగాపురం హెచ్ఎం గోపాల శ్రీధర్,యుపీఎస్ బెరువాడ హెచ్ఎం బీరం జనార్దన్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె రఫీ,ఉపాధ్యాయిని మధుకల తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి









### ఊరూరా కాంగ్రెస్ జెండా ఎగర వేయాలి.

### నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు

### శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి.

పరకాల రూరల్ జనవరి 8 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పరకాల నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో గ్రామపంచాయతీలపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం పరకాల మండలం నాగారం, వెల్లంపల్లి %డ% కామారెడ్డి పల్లి గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్ నిర్మాణ పనులకు పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.గ్రామాల అభివృద్దే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.గత బిఆర్ ఎస్ ప్రభుత్వం గ్రామాలను పట్టించుకోలేదు అన్నారు.నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు.బి ఆర్ ఎస్ నాయకులు చేస్తున్న అసత్యపు ప్రచారాలను తిప్పి కొట్టాలని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ప్రాధాన్యత క్రమంలో అంచలంచలుగా నెరవేరుస్తామని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే ఆర్థికపరంగా ఎన్ని ఇబ్బందులు ఉన్న ఇచ్చిన వాగ్దానాలను నిబద్ధతతో 22 వేల కోట్ల రూపాయలతో ,2 లక్షల లోపు రుణాలను నేరుగా రైతుల ఖాతాలో పంపించి మాఫీ చేయడం జరిగిందన్నారు.సంక్రాంతి నుండి ప్రతి ఎకరాకు రైతు భరోసా అందిస్తామన్నారు.భూమిలేని వ్యవసాయ కుటుంబాలు, కూలీలకు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయల ఇందిరమ్మ ఆత్మ భరోసా క్రింద జనవరి 26 నుండి ప్రారంభిస్తామన్నారు.కుల,మతాలకతీతంగా అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించుటకు ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతరం నాగారం గ్రామ పారిశుధ్య కార్మికులు ఎమ్మెల్యే రేవూరికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగారం గ్రామం మాజీ సర్పంచ్ కట్కూరి స్రవంతి రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి మాజీ ఎంపీపీ స్వర్ణలత మరియు పలు శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెంచర్‌కి దారేది!





### ఆ దారి సర్వే నెంబర్ 702 లోనే ఉంది

### సర్వే నం:702 ప్రభుత్వ భూమి అని ఎమ్మార్వో రిపోర్ట్.

### రోడ్డు తొలగించిన అధికారులు

### అయోమయ స్థితిలో ప్లాట్ల కొనుగోలు దారులు

నర్సంపేట, జనవరి 8, మేజర్ న్యూస్ ( సూర్య): నర్సంపేట పట్టణంలోని నెక్కొండ వెళ్లే వైపున గల శివారులో వెంచర్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. కాగా వెంచర్ కి వెళ్లేందుకు ఏర్పాటు చేసిన అప్రోచ్ రోడ్డు ప్రభుత్వ భూమి నుండి వెళ్తోన్నట్లు గతంలో ఆరోపణలు వెల్లువెత్తాయి. అయినప్పటికీ రెవెన్యూశాఖ, ఆర్ అండ్ బీ, ఐబీ, టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతులు ఇచ్చారని రోడ్డు ఏర్పాట్లు సైతం పూర్తి చేశారు. వెంచర్ లో దాదాపు 70వరకు ప్లాట్లను సిద్ధం చేశారు. వీటిలో చాలా మట్టుకు కొనుగోళ్లు సైతం పూర్తయినట్లు తెలుస్తోంది. కొంతకాలం కిందటే ఈ వెంచర్ ఫైనల్ అప్రూవల్ కోసం వరంగల్ జిల్లా కలెక్టర్ దృష్టికి సైతం వెళ్ళింది. ఈ నేపథ్యంలోనే రోడ్డు ఏర్పాటు చేసిన స్థలం పై విచారణ చేసి రిపోర్ట్ ఇవ్వాలని ఎమ్మార్వో ను ఆదేశించారు జిల్లా కలెక్టర్.. ఎట్టకేలకు నర్సంపేట ఎమ్మార్వో అది ప్రభుత్వ భూమి అని సర్వే నెంబర్ 702 అని రిపోర్ట్ అందజేసినట్లు సమాచారం. బుధవారం నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ వెళ్లేందుకు ఏర్పాటు చేసిన అట్టి రోడ్డును రెవెన్యూశాఖ, మున్సిపాలిటీ అధికారులు తొలగించారు. ఈ క్రమంలో ఇప్పటికే ఆ వెంచర్ లో ప్లాట్లను కొనుగోలు చేసిన వారి పరిస్థితి దిక్కు తోచకుండా ఉంది. ఇదిలా ఉండగా..వెంచర్ నిర్వాహకులు మాత్రం మాకు రెవెన్యూశాఖ నుండి ఎం.ఓ.సీ ఉందని చెప్పడం కోసామెరుపు.

## ఎమ్మెల్యే రేవూరిని సన్మానించిన కట్కూరి దంపతులు



పరకాల రూరల్ జనవరి 8 మేజర్ న్యూస్: పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి బుధవారం నూతన సిసి రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాలలో భాగంగా పరకాల మండలం నాగారం గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే ను పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి స్రవంతి రెడ్డి దంపతులు వారి స్వగృహానికి తీసుకువెళ్లి పుష్పగుచ్చం అందజేసి ఘనస్వాగతం పలికారు అనంతరం కట్కూరి దంపతులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని శాల్వాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కట్కూరి దంపతులకు ఎమ్మెల్యే రేవూరి కృతజ్ఞతలు తెలియజేశారు.

### మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల



పరకాల రూరల్ జనవరి 8 మేజర్ న్యూస్: నడికుడ మండలం నర్సక్కపల్లి గ్రామానికి చెందిన . కనుగుల పెద్ద లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని బుధవారం తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు లింగయ్య కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట బిఆర్ఎస్ జిల్లా నాయకులు పాడి ప్రతాప్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ ధర్మారావు వరికేల కిషన్ రావు.నాగుర్ల సంతోష్.బాబురావు.గ్రామ తాళ్లపెల్లి రమేష్ బాబురావు దేవేందర్ నాగరాజు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### సైబర్ క్రైమ్ గురించి విద్యార్థులకు అవగాహన



మొగుళ్ళ పల్లి జనవరి 8 మేజర్ న్యూస్ (సూర్య ) భూపాలపల్లి ఎస్పీ ఆదేశాల మేరకు మొగులపల్లి ఎస్ఐ బి అశోక్ ఆధ్వర్యంలో మండలంలోని కొరికి శాల గ్రామంలో గల మోడల్ స్కూల్ లో విద్యార్థిని,విద్యార్థులకు సైబర్ క్రైమ్ గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో జరుగుతున్నటువంటి సైబర్ నేరాలతో పాటు, డిజిటల్ అరెస్టుల గురించి తెలియజేశారు.ఏ విధంగా సైబర్ నేరస్తులు ఫేక్ పోలీస్ ఆఫీసర్ అని, చెప్పుకొని అమాయకులకు కాల్ చేసి డిజిటల్ అరెస్టు చేస్తున్నాము అని బెదిరించి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని,అసలు డిజిటల్ అరెస్ట్ అనేది ఉండదన్నారు.. ఎవరికైనా ఇలా సైబర్ నేరస్తులు కాల్ చేసి డిజిటల్ అరెస్టు చేస్తున్నాము అంటే నమ్మ వద్దన్నారు. ఏదైనా ఫేక్ కాల్ వస్తే 1930 నెంబర్ కి కాల్ చేసి రిపోర్ట్ చేయాలని, ముఖ్యంగా మీ యొక్క బ్యాంకు డెబిట్ కార్డు,క్రెడిట్ కార్డు వివరాలు మరియు బ్యాంకు సంబంధించిన ఓటీపీలు, రైతుబంధు రైతు బీమా, రైతు భరోసా వంటి పథకాలకు సంబంధించిన సోషల్ మీడియాలో వచ్చే ఏపీకే యాప్స్ ఇన్స్టాల్ చేసుకోకండి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది కృష్ణ, సారంగపాణి, విజయ్ మరియు మోడల్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ కడియం కావ్య. ఎమ్మెల్యే రేవూరి









### ముస్త్యాలపల్లి దర్గా షరీఫ్ లో ప్రత్యేక పూజలు

పరకాల రూరల్ జనవరి 8 మేజర్ న్యూస్ నడికుడ మండలం ముస్త్యాలపల్లి. మరియు రాయపర్తి గ్రామాలలో. నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ కడియం కావ్య పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరై నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు అనంతరం ముస్త్యాలపల్లి. గ్రామంలో దర్గా షరీఫ్ ఉత్సవాలలో ఎంపీ కడియం కావ్య ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని దర్గా మత గురువులు ఘన స్వాగతం పలికారు. అనంతరం దర్గా నిర్వాహకులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.దర్గా అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేస్తామని,వసతి గృహాల షెడ్డు ఏర్పాటుకు చేయూటకు సహకరిస్తానని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మతసామరస్యాన్ని కాపాడుతూ అందరికీ సమాన న్యాయం అందేలా చూస్తుందని అన్నారు. పరకాల నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడమే ఏకైక లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పని పనిచేస్తున్నదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా పేరు తెచ్చుకున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ఈ ఘనత సీఎం రేవంత్ రెడ్డి దేనని కొనియాడారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి








మహబూబాబాద్ టౌన్, జనవరి 08, మేజర్ న్యూస్(సూర్య):పజలలో సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కల్పించే కార్యక్రమమైనా సైబర్ జాగృక్త దివాస్ లో భాగంగా మహబూబాబాద్ జిల్లా మొత్తం ప్రస్తుతం అతి ఎక్కువగా జరుగుతున్న సైబర్ క్రైమ్ అయినటువంటి డిజిటల్ అరెస్ట్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

డిజిటల్ అరెస్ట్ లో భాగంగా సైబర్ నేరస్తులు వివిధ లా ఎన్ఫోరసెమెంట్ ఆఫీసర్లు లాగా అనగా సిబిఐ ఆఫీసర్ల లాగా, వివిధ రాష్ట్రాల పోలీసులు లాగా , ఈడి ఆఫీసర్ల లాగా, నార్కో ట్రిక్ డ్రగ్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లు లాగా, కస్టమ్స్ అఫిషియల్స్ లాగా , తదితర ప్రభుత్వ ఉద్యోగులుగా నటిస్తూ, అమాయకులైన ప్రజలను మీరు చట్ట వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొన్నారు అని, అనగా మీయొక్క పార్సిల్ లో డ్రగ్స్ దొరికాయాని, మీరు మనీ లాండరింగ్ లో ఇన్వాల్వ్ అయ్యారని, మీ కూతురు లేదా మీ కొడుకు క చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొన్నవారు అని పలు రకాలుగా బెదిరిస్తూ, పోలీస్ ఆఫీసర్ లాగా వివిధ ప్రభుత్వ ఉద్యోగులు లాగా వేషధారణ వేసుకుని, వీడియో కాల్ చేస్తూ లేదా మాములు కాల్ చేస్తూ, అమాయకులను నమ్మించడానికి మరియు బెదిరించడానికి నకిలీ ఎఫ్ ఐ ఆర్ లను,నకిలీ అరెస్టు వారెంట్లను వివిధ ప్రభుత్వ శాఖల పేరుమీద తయారుచేసి , మీరు అరెస్టు కాకుండా ఉండాలంటే మాకు డబ్బులు పంపాలని, లేకుంటే వెంటనే అరెస్ట్ చేస్తామని చెప్పేసి అమాయకులను మోసం చేస్తున్నారు.ఎ ప్రభుత్వ అధికారి కూడా విచారణను కాల్స్ ద్వారా కానీ వీడియో కాల్స్ ద్వారా కానీ చెయ్యరు మరియు అరెస్టును తప్పించడానికి ఎటువంటి డబ్బులను డిమాండ్ చేయరు అని ప్రజలు గమనించాలి. సైబర్ క్రైమ్ జరిగితే వెంటనే 1 9 3 0 నెంబర్ కు లేదా Cybercrime.gov.in వెబ్సైట్లో వెంటనే ఫిర్యాదు చేయాలి

## బిజెపి నేతపై కన్నెర్ర చేసిన యూత్ కాంగ్రెస్

**- ప్రియాంక గాంధీకి తక్షణమే**

**బిజెపి నేత క్షమాపణ చెప్పాలని డిమాండ్**

**- యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో**

**బస్టాండ్ కూడలిలో రాస్తారోకో**

**- దిష్టిబొమ్మ దగ్ధాన్ని అడ్డుకున్న పోలీసులు**

**- పోలీసులకు యూత్ కాంగ్రెస్**

**నాయకుల మధ్య తోపులాట**





కమలాపూర్ జనవరి 8 మేజర్ న్యూస్ సూర్య :కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ పై ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో బిజెపి నేత చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కమలాపూర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. బిజెపి నేత దిష్టిబొమ్మ దగ్ధం చేసే క్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు యూత్ కాంగ్రెస్ నాయకులకు మధ్య తోపులాట జరిగింది. వెంటనే యూత్ కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ మాట్లాడుతూ మహిళా వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన బిజెపి నేత రమేష్ పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మహిళల పట్ల బిజెపికి ఏమాత్రం గౌరవం ఉన్న రమేష్ పై పార్టీ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళల పట్ల అపార గౌరవం ఉందని సంబోధించే దేశ ప్రధాని నరేంద్ర మోడీ వెంటనే రమేష్ బిధురి తో క్షమాపణ చెప్పించాలన్నారు. దేశం కోసం త్యాగాలు చేసిన గాంధీ కుటుంబం నుంచి వచ్చిన ప్రియాంక గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం కన్నతల్లిని అవమానపరిచినట్లేనని అన్నారు. ఎన్నికల సమయంలో బిజెపి ఎప్పుడు మత ఘర్షణలు, రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తూ ఓట్లు వేయించుకోవాలని చూస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కొండపాక మనీష్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు ధర్మల శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షులు చేరాల రోహిత్, ఎంబటి తేజ, కుక్కల కుమార్, అసెంబ్లీ సెక్రటరీ పైస శరత్, ఆడెపు శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శులు పాకా అనిల్, పుల్ల వెంకటేష్, గాలిబ్ నవీన్, మొగిలిచర్ల శ్రీనివాస్, యువజన నాయకులు మొండెద్దుల నాగరాజు, మాట్ల మనోజ్, కడారి వెంకటేష్, ఎర్రగొల్ల అనిల్, ఆకిన పెల్లి శ్రీకాంత్, జక్కుల రాజు, సత్యపాల్, రాజేష్ పాల్గొన్నారు.

## విశ్వభారతి ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించిన అగ్నిమాపక సిబ్బంది






కాజీపేట, డిసెంబర్ 09 : మేజర్ (న్యూస్) కజిపేట బాపూజినగర్ లోని విశ్వభారతి ఉన్నత పాఠశాల లో విద్యార్థుల కు మంటలతో అన్ని రకాల ప్రమాదాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు బాపూజీనగర్ విశ్వభారతి హై స్కూల్ మేనేజ్మెంట్ అగ్నిమాపక సిబ్బంది వారిని పిలిపించి అగ్నితో జరిగే ప్రమాదాల పట్ల అవగాహన మరియు ఇంట్లో జరిగే ప్రమాదవశాత్తు మంటలు చేరవేగితే ఆర్పడానికి ఎన్ని రకాలు ఉంటాయో, ఏ రకంగా ప్రమాదాల నుంచి బయటపడాలి అని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఇంటిలో, షాపింగ్ మాల్స్ లో, దుకాణాల్లో, ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించినప్పుడు ఏ విధంగా బయటపడాలో విద్యార్థులకు సిబ్బంది అవగాహన కల్పించారు. పాఠశాల విద్యార్థులకే కాదు టీచర్లకు, విద్యార్థి తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించారు. అగ్నిమాపక సిబ్బందిచే ఇటువంటి మంచి కార్యక్రమం చేపట్టిన పాఠశాల సిబ్బందికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫైర్ అధికారి దయాకర్, లిస్ట్ మెన్ కే జనార్ధన్, ఫైర్ మెన్ ఎండి యాఖుబ్, ఫైర్ మాన్ రత్నాకర్, ఫైర్ మాన్ గౌతమ్ ముని, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం.. రోడ్డు ప్రమాదాలు అరికడదాం









మహబూబాబాద్ టౌన్, జనవరి 08, మేజర్ న్యూస్(సూర్య):రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని వర్సటైల్ స్కూల్లో పిల్లలకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలం లలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 15 నుండి ఫిబ్రవరి 14, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రతీ ఒక్కరు బాధ్యత యూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ ఎం.సాయి చరణ్, వెంకట్ రెడ్డి, అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తుకు బానిస కావొద్దు




### వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

### నెహ్రు యువ కేంద్ర ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల పై అవగాహన సదస్సు

వరంగల్ ప్రతినిధి జనవరి8 మేజర్ న్యూస్(సూర్య)భారతదేశ భవిష్యత్తు యువత పైన ఉందని, యువత మాదకద్రవ్యాలు, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని,మాదక ద్రవ్యాల దుర్వినియోగం లేని సమాజ స్థాపన కృషి చేయాలని వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య,పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి లు సంయుక్తంగా పిలుపునిచ్చారు.నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్ సౌజన్యంతో నెహ్రూ యువ కేంద్ర వరంగల్ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీలో మాదకద్రవ్యాల నియంత్రణపై ఈస్ట్ బ్లాక్ సెమినార్ హాల్లో జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు.ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ భారతదేశంలో డ్రగ్ దుర్వినియోగం సమస్యగా మారిందని,ఇది వ్యక్తులకే కాకుండా కుటుంబాలు, సమాజాన్ని కూడా ప్రభావితం చేస్తుందనీ అన్నారు.యువత ముఖ్యంగా డ్రగ్స్ వాడటం వలన తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటూ, మానసిక స్థిరత్వం కోల్పోవడమే కాకుండా,నేరాల పెరుగుదలకు కూడా కారణమవుతున్నారని అన్నారు.వీటికి దూరంగా ఉన్నప్పుడే మంచి పౌరులుగా ఎదుగుతారని పిలుపునిచ్చారు.పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో యువత ఎక్కువగా గంజాయి మత్తులో పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, క్షణిక ఆనందం కోసం నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దని,ఒకసారి అలవాటైతే అది వ్యసనంగా మారుతుందని మత్తుకు బానిసలు కావద్దని యువతకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా నార్కోటిక్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్,సురేష్ లు మాట్లాడుతూ యువత కి మాదక ద్రవ్యాల కి బానిస కాకుండా ఉండడానికి సూచనలు చేశారు ఆంటీ నార్కోటిక్స్ డిపార్ట్మెంట్ డియస్పి సైదులు మాట్లాడుతూ తమ చుట్టూ పక్కల ఎవ్వరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తూ కనిపిస్తే డైల్ 100 నెంబర్ మరియు హెల్ప్ లైన్ నంబర్ 1933 కి తెల్పవల్సిందిగా యువత ను కోరారు.గంజాయిని ఎవరైనా సరఫరా చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కఠినంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా రిసోర్స్ పర్సన్స్ గా నార్కోటిస్ డిపార్ట్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి రవీందర్, సైక్రియాటిస్ట్ డాక్టర్ భరత్ కుమార్, హెల్పింగ్ హాండ్స్ సొసైటీ ట్రైనర్ లు వివిధ అంశాల పైన పిపిటి ద్వారా యువతకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ సూరనేని శ్రీధర్, వాగ్దేవి కళాశాల ప్లేస్మెంట్ సెల్ డీన్ ఎస్ ఎస్ వి ఎన్ శర్మ,ఎంబీఏ డిపార్ట్మెంట్ డా. వై భాస్కర్ రావు, ఎంబీఏ డిపార్ట్మెంట్ అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ మురళి, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపెల్లి మధు, జక్కి శ్రీకాంత్,అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో పాఠశాల పునఃప్రారంభం




కురవి, జనవరి 8,మేజర్ న్యూస్ (సూర్య ): సీరోలు మండలం కొత్తూరు (సి) గ్రామపంచాయతీ పరిధిలోని గుజిలితండా లో గత పది సంవత్సరాల క్రితం మూతపడిన ప్రాథమిక పాఠశాల తిరిగి పునః ప్రారంభించాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి ఎ రవీందర్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించిన సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మలిశెట్టి వేణు, జాటోతు రాందాస్ నాయక్ లు ఈ విషయాన్ని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ కి మలిశెట్టి వేణు ఫోన్ ద్వారా తెలియజేయడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డిఇఓ రవీందర్ రెడ్డి తో మాట్లాడి తక్షణమే గుజిలితండా లో పాఠశాల పునః ప్రారంభించాలని అదేశించారు. దీంతో స్పందించిన డిఇఓ రవీందర్ రెడ్డి సంక్రాంతి పండుగ తర్వాత గుజిలితండా లో పాఠశాల పునఃప్రారంభించాలని సీరోలు ఎంఇఓ ఇస్లావత్ లచ్చిరాం నాయక్ కు ఆదేశాలు జారీ చేశారు. దీంతో గత పది సంవత్సరాలుగా మూతపడిన పాఠశాల ఎమ్మెల్యే చొరవతో మరో వారం రోజుల్లో తెరుచుకోనుండడంతో సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.